




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


బీసీ రిజర్వేషన్ల కోసం మహోద్యమం




MONDAY 6TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 186 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 6 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 187 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI





## ఏసీబీ జోరుకు.. అనుమతుల కళ్లెం!

- ప్రాసిక్యూషన్‌కు ఏసీబీకి అనుమతివ్వని వైనం
- వివిధ శాఖ ల అధిపతుల వద్ద మగ్గుతున్న వినతులు
- జాప్యాన్ని సాకుగా చూపి, కోర్టు ఉత్తర్వులు తెచ్చుకునిపోస్టింగ్‌లు పొందుతున్న అవినీతి ఉద్యోగులు
- హైకోర్టు ఉత్తర్వులపై సవాల్ చేయని అధికారులు
- లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికినామళ్లీ కీలక పోస్టింగులు దక్కించుకుంటున్న కొందరు
- 9 నెలల్లో 203 కేసులు.. నాలుగో వంతు కేసుల దర్యాప్తునకు కూడా ఏసీబీకి దక్కని అనుమతులు!

➢ మిగతా 2వ పేజిలో..

# బీసీ రిజర్వేషన్లపై తగ్గేది లేదు..

- బలంగా వాదించండి
- సీనియర్ న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- జీవో 9కి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై నేడు విచారణ చేపట్టనున్న సర్వోన్నత న్యాయస్థానం
- అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ్ దవేలతో ఫోన్‌లో మంతనాలు
- ఢిల్లీకి హుటాహుటిన భట్టివిక్రమార్క, పొన్నం, వాకిటి
- 42 శాతంపై కోర్టుల్లో ప్రతికూల స్పందన వస్తే పార్టీ పరంగా బీసీలకు ఆ మేరకు రిజర్వేషన్లు!



న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబరు 5

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టుకు చేరింది. బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరులో తీసుకొచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారించనుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వీ, సిద్ధార్థ్ దవేతో ఫోన్‌లో ప్రత్యేకంగా మంతనాలు జరిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు గడువు, గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లుల పెండింగ్, రాష్ట్ర ప్రభుత్వాలకు జీవో 9ని తీసుకొచ్చే అధికారం తదితర అంశాలపై వారితో అరగంటకు పైగా చర్చించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఇందులో రాజీపడే ప్రసక్తేలేదని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ 42% బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని, ఆ దిశగా ముందుకెళ్లాలని సీనియర్ న్యాయవాదుల ఎదుట చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని సూచించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా సహ ఇతర కేసులగురించి చర్చించినట్టు సమాచారం.

### ఢిల్లీకి భట్టి విక్రమార్క, పొన్నం, వాకిటి..

జీవో 9కి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

➢ మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్‌కు నలుగురి పేర్లు!

- ప్రతిపాదించిన ఇన్‌చార్జి మంత్రులు
- జాబితాను 3 పేర్లకు కుదించే అవకాశం
- ఉప ఎన్నిక ప్రచారంపై మీనాక్షి, మహేశ్‌గౌడ్ సమీక్ష

హైదరాబాద్, అక్టోబరు 5

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి నలుగురు నేతల పేర్లను ఇన్‌చార్జి మంత్రులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. స్థానిక నేతలు నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్ యాదవ్‌ల పేర్లను వారు ప్రతిపాదించినట్లు సమాచారం. గెలిచే అవకాశం ఉన్న నేతల పేర్లను ప్రతిపాదించాల్సిందిగా ఉప ఎన్నికకు ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల సూచించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నాలుగు పేర్లను ప్రతిపాదిస్తూ టీపీసీసీ చీఫ్



➢ మిగతా 2వ పేజిలో..

## డార్జిలింగ్‌లో వరుణుడి బీభత్సం

- భారీ వర్షాలకు వరదలు, విరిగిపడ్డ కొండచరియలు
- వేర్వేరు ప్రాంతాల్లో 20 మంది దుర్మరణం

డార్జిలింగ్, అక్టోబరు 5 : పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం డార్జిలింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల వల్ల డార్జిలింగ్, ఆ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వరద పోటెత్తగా, చాలా చోట్ల పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో డార్జిలింగ్, ఆ జిల్లాలోని మిరీక్ సహా ఇతర ప్రాంతాల్లో ఆదివారం జరిగిన ఘటనల్లో పలువురు చిన్నారులు సహా 20 మంది ప్రాణాలు కోల్పోయారు.ఒక్క మిరీక్ ప్రాంతంలోనే 11 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గాయపడ్డారని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రకటించాయి. మిరీక్, సిలిగురి ప్రాంతాలను కలిపే బాలాసోన్ నదిపై దుదియాలో ఉన్న ఓ వంతెన కూలిపోయింది. దీంతో పరిసర ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా



➢ మిగతా 2వ పేజిలో..

## బిహార్ ఎన్నికలు నవంబరు 22లోపే

- ఛఠ్ పూజలాగే ఉత్సాహంగా పాల్గొనాలి
- ఓటర్లకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పిలుపు
- ఎన్నికల సన్నద్ధతపై పట్నాలో సమీక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 5:

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు.. శాసనసభ పదవీకాలం ముగిసే నవంబరు 22వ తేదీలోపే జరుగుతాయని ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ స్పష్టంచేశారు. ఛఠ్ పూజ(ఈ నెల 25 నుంచి 28 వరకు) మాదిరిగానే ఓటింగ్‌లోనూ ఆనందోత్సాహాలతో పాల్గొనాలని రాష్ట్ర ఓటర్లకు పిలుపిచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశామన్నారు. ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)ను చట్టబద్ధంగానే చేపట్టామని చెప్పారు. త్వరలోనే దీనిని దేశవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. రెండ్రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం రెండో రోజు ఆదివారం ఆయన పట్నాలో సహచర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలతో కలిసి అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బూత్ స్థాయి అధికారు(బీఎల్‌వో)లు కూడా దీనికి హాజరయ్యారు. బిహార్ ఎన్నికలతో మొదలలయ్యే పలు సంస్కరణలను సీఈసీ




➢ మిగతా 2వ పేజిలో..

## ఆక్రమించింది వెనక్కి తీసుకోవాలి... మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: పాకిస్తాన్ పాలకుల అణచివేతపై పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ప్రజలు తిరగబడటం, ఉద్రిక్తతల నేపథ్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (%=ూా%) చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం అనే ఇంటిలోని ఒక గది 'పాక్ ఆక్రమిత కశ్మీర్' అని అన్నారు. ఇంట్లోని గదిని ఎవరో ఆక్రమిస్తే దానిని మనం వెనక్కి తీసుకోవాలని, మనది అవిభక్త భారతదేశమని గుర్తుంచుకోవాలని అన్నారు. మధ్యప్రదేశ్ సాత్నాలో సింధీ క్యాంప్ గురుద్వారా ప్రారంభోత్సవంలో మోహన్ భగవత్ ఆదివారం నాడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. మనని మనం భిన్నంగా పిలుచుకుంటున్నప్పటికీ మనమంతా ఒకటేనని, మనమంతా హిందువులమేనని అన్నారు. 'చాలా మంది సింధీ సోదరులు ఇక్కడున్నారు. నాకు చాలా సంతోషంగా ఉంది. వాళ్లు పాకిస్తాన్ వెళ్లలేదు. వాళ్లు అవిభక్త భారతదేశానికి వెళ్లారు. పరిస్థితులు మనల్ని ఇక్కడి నుంచి ఆ ఇంటికి పంపాయి. ఎందుకంటే ఆ ఇల్లూ, ఈ ఇల్లూ వేరుకావు. ఇండియా మొత్తం ఒకే ఇల్లు. నా ఇంట్లో టేబులు, కుర్చీ, బట్టలు ఉంచుకునే గదిని ఒకరు తొలగించారు. దాన్ని ఆక్రమించుకున్నారు. రేపు, వాటిని నేను వెనక్కి తీసుకోవాలి' అని మోహన్ భగవత్ అన్నప్పుడు సభలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి.

# బీసీ రిజర్వేషన్లపై తగ్గేది లేదు..

➢ మొదటి పేజీ తరువాయి

మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వారి వెంట బీసీ సంక్షేమం, సంబంధిత శాఖల అధికారులు కూడా ఉన్నారు. జీవో 9కి అనుకూలంగా ప్రభుత్వం తరపున వాదన లు వినిపిస్తున్న ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీతో వారు భేటీ కానున్నారు. కులగణన సర్వే మొదలుకుని జీవో 9 జారీకి దారి తీసిన పరిస్థితులు, ఇతర అంశాలను ఆయన కు వివరించనున్నారు. కాగా, మంత్రుల బృందం ఆదివారం రాత్రి సుప్రీంకోర్టులో తెలంగాణ స్టాండిం గ్ కౌన్సిల్ శ్రవణ్‌కుమార్‌తో సమావేశమై చర్చలు జరిపింది. కాగా, సుప్రీంలో పిటిషన్ దాఖలైన వెంట నే బీసీ సంక్షేమ శాఖ అధికారుల బృందం ఢిల్లీకి చేరుకుంది. బీసీ రిజర్వేషన్లు, అమలు, కొత్త జీవో తదితర అంశాలపై న్యాయవాదులతో చర్చించింది.

### సుప్రీంకోర్టు స్పందనపై నేతల్లో ఉత్కంఠ..

జీవో 9ని కొట్టివేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందన ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అధికార కాంగ్రెస్ నేతల్లో నెలకొంది. ఇప్పటికే జీవో 9ని వ్యతిరేకిస్తూ హైకోర్టులోనూ పిటిషన్ దాఖలు కాగా.. దానిపై ఈ నెల 8న విచారణ జరగనుంది. అయితే ఆ జీవోకు మద్దతుగా ప్రజాప్రతినిధులు, సంఘాలతో హైకోర్టులో అఫిడవిట్లు దాఖలు చేయించేందుకు పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతోంది. ఈ ప్రయత్నాలు ఇలా కొనసాగుతుండగానే.. సుప్రీంకోర్టులోనూ జీవో 9కి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలైంది. దీంతో ఈ కేసు ఇప్పటికే హైకోర్టులో విచారణలో ఉన్నందున.. అక్కడే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు చెబుతుందా? లేక ఏదైనా సూచన చేస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా ఇచ్చిన ఈ జీవో.. చట్ట విరుద్ధమంటూ పిటిషన్‌దారు పేర్కొన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసే అవకాశం ఉంటుందన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో ప్రభు త్వం తరపున బలమైన వాదనలు వినిపించడంలో న్యాయవాదులకు సహకారం అందించేందుకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అధికారులు ఢిల్లీకి వెళ్లారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### ఎన్నికలపై ముందుకే..!

జీవో 9పై న్యాయస్థానాల స్పందన ఎలా ఉన్నా.. ఎన్నికలపై ముందుకే వెళ్లాలన్న యోచనలో రాష్ట్రప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. జీవో 9 పట్ల కోర్టులు సానుకూలంగా స్పందిస్తే ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ కోర్టుల స్పందన ప్రతికూలంగా ఉంటే.. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం ప్లాన్-బీ సిద్ధం చేసుకుని ఉన్నట్లు చెబుతున్నారు. జీవో 9 రాజ్యాంగ విరుద్ధమని, రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఒకవేళ సుప్రీంకోర్టు ధర్మాసనం చెప్పినా, లేక ఈ నెల 8న హైకోర్టు ఇలా సూచించినా.. తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లు ప్రకటించి ఎన్నికలపై ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. అదే జరిగితే సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంటుంది కాబట్టి.. ఎన్నికల షెడ్యూల్‌ను రీ షెడ్యూల్ చేయాల్సి రావచ్చునని అంటున్నారు.

### 'జీవో 9తో ప్రాథమిక హక్కులకు భంగం'

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ ఈ నెల 4న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వంగా గోపాల్‌రెడ్డి.. అందు లో పలు అంశాలను ప్రస్తావించారు. "బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చింది. అయితే ఇప్పటికే ఎస్సీలకు అమల్లో ఉన్న 15%, ఎస్టీలకు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి. ఇది ముమ్మాటికీ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కు విరుద్ధం. జీవో 9 ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుంది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. అయితే, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోపు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేస్తే తీవ్ర నష్టం జరిగే ప్రమాదంఉంది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ఇవకాశాలు తక్కువగా ఉన్నందున నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించాం. అత్యవసర పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జీవో అమలుపై స్టే ఇవ్వండి" అని గోపాల్‌రెడ్డి పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

## 4 లక్షల యూనిట్ల ఎగుమతి లక్ష్యం సాధిస్తాం

➢ మొదటి పేజీ తరువాయి

చేరాయి. 'మొదటి త్రైమాసికంలో దాదాపు 1.10 లక్షల యూనిట్లు, ప్ర?థమార్ధంలో 2.07 లక్షల యూనిట్లను ఎగుమతి చేశాం. ఇదే వేగాన్ని కొనసాగిస్తే, ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించుకున్న 4 లక్షల యూనిట్ల ఎగుమతి లక్ష్యాన్ని తప్పక చేరుకుంటాం అని ఆయన అన్నారు. తమ ఎగుమతులు దేశీయ పోటీదారుల కంటే రెండింతలు ఎక్కువే ఉన్నాయన్నారు.

## జూబ్లీహిల్స్‌కు నలుగురి పేర్లు!

➢ మొదటి పేజీ తరువాయి

మహేశ్‌కుమార్ గౌడ్‌కు వారు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ ఆదివారం ఢిల్లీకి వెళ్లడానికి ముందు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌తో భేటీ అయ్యారు. సీఎం రేవంత్ సూచన మేరకు జరిగిన ఈ భేటీలో ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణతోపాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రతిపాదించిన నాలుగు పేర్ల పైనా ప్రాథమికంగా చర్చించారు. దీనిపై సోమవారం లేదా మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో భట్టివిక్రమార్క, మహేశ్‌గౌడ్, మీనాక్షీ నటరాజన్, మంత్రి ఉత్తమ్ సమావేశమై చర్చించనున్నట్లు తెలిసింది. సర్వేలు, నివేదికల ఆధారంగా ఆశావహుల జాబితాను షార్ట్‌లిస్ట్ చేసి మూడు పేర్లతో అధిష్ఠానానికి ప్రతిపాదన పంపనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం జరుగుతున్న తీరుపై మీనాక్షీ నటరాజన్, మహేశ్‌గౌడ్ ఆదివారం ప్రజాభవన్‌లో సమీక్ష నిర్వహించారు. మంత్రి తుమ్మల, డివిజన్ల వారీ ఇన్‌చార్జులుగా ఉన్న వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఎన్నికల ప్రచారం వ్యక్తి కేంద్రీకృతంగా కాకుండా పార్టీ, సిద్ధాంతం కేంద్రీకృతంగా సాగాలని మహేశ్‌గౌడ్, మీనాక్షి సూచించారు. అభ్యర్థిని సర్వేల ఆధారంగా అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

# ఏసీబీ జోరుకు.. అనుమతుల కళ్లెం!

హైదరాబాద్, అక్టోబరు 5

రాష్ట్రంలో ఏసీబీ జోరుకు 'అనుమతుల' ఆటంకం ఎదురవుతోంది. వరుసగా అవినీతి అధికారులను పట్టుకుంటున్నా వారిని విచారించేందుకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఏసీబీకి అనుమతులు రావడం లేదు. దీనితో అవినీతి కేసుల దర్యాప్తులు ఏళ్లకేళ్లు జాప్యం అవుతున్నాయి. ఈ ఆలస్యాన్ని సాకుగా చూపుతున్న అవినీతి అధికారులు తిరిగి పోస్టింగులు తెచ్చుకుంటున్నారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికినవారు కూడా పైఅధికారులను మచ్చిక చేసుకుని కీలకమైన పోస్టులు దక్కించుకుంటున్నారు. ఇలాంటి వారు మళ్లీ యథేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారని.. ఉన్నతాధికారుల తీరే దీనికి కారణమని విమర్శలు వస్తున్నాయి. అవినీతికి పాల్పడుతున్న వారిని, ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారులను ఏసీబీ అరెస్టు చేసినా.. తదుపరి దర్యాప్తు కోసం సదరు అవినీతి అధికారికి సంబంధించిన శాఖ ఉన్నతాధికారుల అనుమతి కావాలి. ఏసీబీ అధికారులు సంబంధిత ఉద్యోగి చేసిన నేరాన్ని వివరిస్తూ, ప్రాసిక్యూషన్ చర్యలకు అనుమతి ఇవ్వాలంటూ లేఖలు రాస్తారు. సంబంధిత శా?ఖాధిపతులు ఏసీబీ లేఖలపై నెల రోజుల్లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ శాఖాధిపతులు ప్రాసిక్యూషన్ చర్యలకు అనుమతులు ఇవ్వకుండా ఏళ్లకేళ్లు పెండింగ్‌లో పెడుతున్నారు. ఆ లోపు సదరు అవినీతి ఉద్యోగులు బెయిల్‌పై బయటికి వచ్చి, మళ్లీ విధుల్లో చేరుతున్నారు. తమపై చర్యలకు అనుమతులు ఇవ్వాల్సిన ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఏసీబీ లేఖలను అలాగే పెండింగ్‌లో పెట్టేలా చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### హైకోర్టును తప్పుదారి పట్టించి..

తిరిగి ఉద్యోగాల్లో చేరిన అవినీతి ఉద్యోగులు రెండు, మూడేళ్లు ఆగి తమకు పదోన్నతులు ఇవ్వడం లేదంటూ హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఏసీబీ కేసు అంశాన్ని దాచిపెడుతున్నారు. ఈ క్రమంలో వారికి అనుకూలంగా ఉత్తర్వులు వస్తున్నాయి. ఇందులో అవినీతి ఉద్యోగులకు ఉన్నతాధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పదోన్నతులు ఇవ్వడం లేదంటూ సదరు ఉద్యోగులు హైకోర్టులో కేసు వేసినప్పుడు.. ఏసీబీ కేసు పెండింగ్‌లో ఉండటం వల్లే పదోన్నతి ఇవ్వడం లేదని ఉన్నతాధికారులు కోర్టుకు చెప్పకపోవడమే దీనికి తార్కాణమనే విమర్శలు వస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జగదీశ్‌బాబు.. 2017లో కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సమయంలో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. జగదీశ్‌బాబుపై ప్రాసిక్యూషన్ కోసం సంబంధిత శాఖ ఉన్నతాధికారి నుంచి ఏసీబీకి అనుమతి రాలేదు. ఈ క్రమంలో కీలక పోస్టింగ్ దక్కించుకున్న ఆయన.. ఈ ఏడాది జూలైలో మరో కాంట్రాక్టర్ నుంచి రూ.90వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి మళ్లీ పట్టుబడ్డారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇలాంటి అధికారులు చాలా మంది ఉన్నారని అధికార యంత్రాంగంలోనే చర్చ జరుగుతోంది. ప్రజావేగులు ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోతుంది.

### పావు వంతు కూడా అనుమతులు రాక..

ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు ఏసీబీ అధికారులు 203 కేసుల్లో ప్రాసిక్యూషన్ చర్యలకు అనుమతి కోరుతూ లేఖలు పంపారు. అందులో పావువంతు కూడా అనుమతులు రాలేదని తెలిసింది. గత ఏడాది కూడా 152 కేసుల్లో 223 మందిని అరెస్టు చేసిన ఏసీబీకి సగం కేసుల్లో కూడా ప్రాసిక్యూషన్ చర్యలకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి రాలేదని సమాచారం. దీనితో ఆ కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేయలేక పోతుమని ఏసీబీ అధికారులు వాపోతున్నారు. అంతేకాదు ఏళ్లకేళ్ల జాప్యం తర్వాత శాఖాధికారుల నుంచి అనుమతులు వచ్చి, చార్జిషీట్లు దాఖలు చేసినా.. కోర్టు విచారణ పూర్తవడానికి కొన్నేళ్లు పడుతుందని అంటున్నారు. ఇటీవల ఏసీబీ జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనను గమనిస్తే 2013లో నమోదైన కేసులో ఇటీవల అంటే సుమారు 12 ఏళ్ల తర్వాత శిక్ష పడటం గమనార్హం. అవినీతికి పాల్పడుతున్న వారిని పట్టుకోవడం ఎంత ముఖ్యమో, సకాలంలో శిక్షపడేలా చూడటం అంతే ముఖ్యమని ప్రజావేగులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులే ఏసీబీకి అడ్డుపడుతుండటంపై ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు.

## డార్జిలింగ్‌లో వరుణుడి బీభత్సం

➢ మొదటి పేజీ తరువాయి

తెగిపోయాయి. కొండచరియలు విరిగి పడడంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు ధ్వంసమై చాలా మంది నిరాశ్రయులవ్వగా.. పలువురి ఆచూకీ గల్లంతయింది. వర్షాలకు తోడు కొండచరియలు విరిగి పడుతుండడంతో డార్జిలింగ్‌లోని పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసేశారు. డార్జిలింగ్ అందాలను చూసేందుకు వచ్చిన వేల మంది పర్యాటకులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. సోమవారం వరకు డార్జిలింగ్‌లో భారీ వర్షాలు కొనసాగుతాయనే వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోపక్క, భూటాన్‌లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశముందనే హెచ్చరికలు కూడా ఉన్నాయి. కాగా, డార్జిలింగ్‌లో విపత్కర పరిస్థితిపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరోవైపు, నేపాల్‌లోనూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో నేపాల్‌లో 51 మంది ప్రాణాలు కోల్పోయారు.

## పెరగనున్న ముడి చమురు ఉత్పత్తి




వియన్నా (ఆస్ట్రియా): నవంబరు నుంచి ముడి చమురు రోజువారీ ఉత్పత్తిని 1.37 లక్షల బ్యారెళ్ల మేర పెంచాలని ఒపెక్ దేశాల కూటమి, రష్యా నిర్ణయించాయి. తాము కోల్పోయిన వాటా పెంచుకునేందుకు రోజువారీ ఉత్పత్తిని 2.74 లక్షల నుంచి 5.48 లక్షల బ్యారెళ్ల మేర పెంచాలని సౌది అరేబియా పట్టుపట్టింది. అయితే మెజారిటీ దేశాలు 1.37 లక్షల బ్యారెళ్ల పెంపునకు అమోదం తెలిపాయి. దీంతో ఈ సంవత్సరం మార్చి నుంచి ఈ దేశాలు అమలు చేస్తున్న ఉత్పత్తి కోతకు తెరపడింది. తాజా నిర్ణయంతో ప్రస్తుతం 65 డాలర్ల వద్ద ట్రేడవుతున్న బ్రెంట్ రకం చమురు బ్యారెల్ ధర మరింత దిగి వస్తుందని భావిస్తున్నారు.

# బిహార్ ఎన్నికలు నవంబరు 22లోపే

➢ మొదటి పేజీ తరువాయి

విశదీకరించారు. ఇక నుంచి ఈ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా పోలింగ్ కేంద్రానికి 1,200 మంది మాత్రమే ఓటర్లు ఉంటారని చెప్పారు. 'బిహార్లోని వైశాలి ప్రపంచానికే ప్రజాస్వామ్య మార్గాన్ని ఎలా చూపిందో.. అదే విధంగా ఓటర్ల జాబితాల ప్రక్షాళనలో వీరు దేశానికే స్ఫూర్తిగా నిలిచారు' అని కొనియాడారు. ప్రతి ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాల సవరణ ప్రజాప్రాతినిధ్య చట్టప్రకారం చట్టబద్ధమేనని.. ఎన్నికలు ముగిశాక సవరించడం కుదరదని గుర్తుచేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెప్టెంబరు 30న ఓటర్ల జాబితాను ప్రచురించామని.. చేర్పులు, తొలగింపులపై అభ్యంతరాలున్నా.. అర్హులైనవారిని చేర్చకపోయినా.. అభ్యంతరాలు తెలియజేసేందుకు ఇప్పటికీ పది రోజుల వ్యవధి ఉందని చెప్పారు. అన్ని అభ్యంతరాలను ఓటర్ నమోదు అధికారు(ఈఆర్‌వో)ల స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. నామినేషన్లు మొదలు కాగానే ఓటర్ల జాబితా నిశ్చలంగా ఉంటుందని.. ఎన్నికల ప్రక్రియ ముగిసేదాకా అందులో మార్పులకు ఆస్కారం ఉండదన్నారు.

### పారదర్శకత కోసం 17 సంస్కరణలు..

ఎన్నికల ప్రక్రియలో నిష్పాక్షికత, పారదర్శకత కోసం 17 సంస్కరణలను బిహార్ ఎన్నికల నుంచే ఎన్నికల కమిషన్ శ్రీకారం చుడుతోందని జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. వీటిలో పోలింగ్ సందర్భంగా కొన్ని, ఓట్ల లెక్కింపు సమయంలో కొన్ని అమలవుతాయన్నారు. ఇకపై ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండరని స్పష్టంచేశారు. ప్రస్తుతం 1,500 మంది ఓటర్లు ఉంటున్నారు. తాజా సవరణతో బిహార్లో ఇప్పుడున్న 77,895 పోలింగ్ కేంద్రాలు 90,712కి పెరుగుతాయి.

బీఎల్‌వోలు గుర్తింపు కార్డులు ధరించడం తప్పనిసరి. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ కేంద్రాల వెలుపల ఓటర్లు తమ మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేసేందుకు ఒక కేంద్రం ఏర్పాటుచేస్తారు.

ఎన్నికల గుర్తు ఉన్నప్పటికీ.. ప్రస్తుతం ఈవీఎంలోని బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి ఫొటో బ్లాక్ అండ్ వైట్‌లో ఉంటోంది. వారిని గుర్తించడం కష్టంగా ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఫొటోలు ఇక కలర్‌లో ఉంటాయి. బిహార్‌తో మొదలుపెట్టి ఇక దేశవ్యాప్తంగా ఇదే అమలవుతుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఉంటారో ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే ఫాం-17సీకి, ఈవీఎం కౌంటింగ్ యూనిట్‌లో పోలైన ఓట్లల సరిపోలనప్పుడు వీవీప్యాట్లన్నిటినీ పూర్తిగా లెక్కిస్తారు.

ఇక మీదట ఓట్ల లెక్కింపులో తుది రెండు రౌండ్ల ముందు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను రీకౌంట్ చేస్తారు.

### ఆధార్ గుర్తింపు కార్డు మాత్రమే..

గుర్తింపు ధ్రువపత్రాల్లో ఆధార్‌ను చేర్చడంపై జ్ఞానేశ్‌కుమార్ స్పష్టత ఇచ్చారు. అది గుర్తింపు కార్డు మాత్రమేనన్నారు. అదీగాక ఆధార్ నంబర్ ఇవ్వాలని ఎన్యుమరేషన్ ఫాంలో ఎన్నికల కమిషనే కోరిందని గుర్తుచేశారు. 'సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. ఆధార్ చట్టం కింద కూడా ఆధార్ కార్డును పుట్టినరోజు, చిరునామా, పౌరసత్వాలకు ధ్రువీకరణగా పరిగణించడానికి వీల్లేదు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 26వ సెక్షన్ ప్రకారం అది ఐచ్ఛికం మాత్రమే' అని ఆయన వివరించారు.

## ఇలా చేస్తే తలనొప్పి మాయం

ఒక్కోసారి విపరీతంగా తలనొప్పి వేధిస్తూ ఉంటుంది. అలాంటప్పుడు వెంటనే మందు బిళ్ల మింగకుండా పాటించాల్సిన చిట్కాల గురించి తెలుసుకుందాం...

తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు చీకటి గదిలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి. చీకటి వల్ల కళ్లు, మెదడు విశ్రాంతి పొంది వెంటనే తలనొప్పి తగ్గుతుంది.

ఒక్కోసారి శరీరంలో ఏర్పడే నిర్జలీకరణ వల్ల కూడా తలనొప్పి వస్తుంటుంది. తలనొప్పి అనిపించగానే ఒక గ్లాసు మంచి నీళ్లు తాగితే ఉపశమనంగా ఉంటుంది.

కొన్ని ఐస్ క్యూబ్స్‌ను చేతిరుమాలులో చుట్టి నుదిటి మీద ఉంచుకుంటే తలనొప్పి తగ్గుతుంది. చల్లటి నీళ్లతో తడిపిన తువాలును తలకు చుట్టుకున్నా ఫలితం ఉంటుంది.

గోరువెచ్చని గ్రీన్ టీ తాగినా ప్రయోజనం కనిపిస్తుంది. గ్రీన్ టీ లోని యాంటి ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గించి నరాల పనితీరును క్రమబద్ధీకరిస్తాయి. దీంతో తలనొప్పి తగ్గుతుంది.

శరీరంలో చక్కెర స్థాయి తగ్గినా విపరీతంగా తలనొప్పి వస్తుంది. ఏదైనా పండు లేదా డ్రై ఫ్రూట్స్ తింటే సమస్య తీరుతుంది.

మెడ మీద హాట్ బ్యాగ్ పెట్టుకున్నా మెల్లగా మర్దన చేసుకున్నా కండరాలు సడలి తలనొప్పి తగ్గుతుంది.ఎక్కువసేపు టీవీ చూస్తున్నాబీ మొబైల్, ల్యాప్‌టాపలను అదేపనిగా వినియోగిస్తున్నా తలనొప్పి తప్పదు. కాబట్టి స్క్రీన్ టైమ్‌ను నియంత్రించుకుని సమయానుసారం వ్యాయామం చేయడం, నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. యోగ, ధ్యానం లాంటివి కూడా మంచి ఫలితాన్నిస్తాయి.

# పదవులే లక్ష్యం.


## సైంధంతికత'ను మరుస్తున్న యువ నాయకులు.




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్షరం న్యూస్ ప్రతినిధి, , అక్టోబర్ 05**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

స్థానిక సంస్థల ఎన్నికల నగర మోగడం తో జిల్లా రాజకీయాల్లో మార్పులు శర వేగంగా జరుగుతున్నాయి. రాజకీయాల్లో యువతకు ఆసక్తి పెరుగడం తో పాటు నాయకులు గా ఎదగాలనే తపన కూడ దృఢంగా కనబడుతుంది. ముఖ్యంగా పెద్దపల్లి నియోజక వర్గాన్ని తీసుకుంటే ఉద్యమ బాటలో నడిచిన చాలా మంధి ఇప్పుడు రాజకీయంగా చాలా ఆక్టివ్ గా ఉన్నారు, గ్రామ , మండల, జిల్లా స్థాయి లో ఏదో ఒక పదవి లో ఉంటూ తమ, తమ పదవులను విజయవంతంగా నిర్వహిస్తూ, ఆయా పార్టీల్లో భవిష్యత్తు ను చూసుకుంటున్నారు. రాజకీయాల్లో యువత సక్రియంగా ఉండడం ప్రశంసనీయమే. కానీ రాజకీయాల్లో కావల్సిన ఓపిక దూర దృష్టి కొరవడుతున్న కారణంగా కొందరు నాయకులు అవకాశవాద రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత నేటి వరకు జరిగిన రాజకీయ సమీకరణాలను గమనిస్తే, కేవలం పదవుల కోసమే పరుగులు పెడుతున్న యువ నాయకుల సంఖ్య పేరుగుతున్నట్లు గా కనబడుతుంది. ఇది రాజకీయ వ్యవస్థను, సమాజాన్ని, ముఖ్యంగా ప్రజలను, మోసం చేయడమే. ఎన్నికల సమయం లో సమాజ సేవ భావన తో ప్రజల్లోకి వచ్చామని చెప్పుకున్న ఉన్నత విద్యావంతులు దురదృష్టవశాత్తూ, నైతికతను వదిలేసి పదవుల కోసం పాకులాడడం, కొందరు పార్టీలు మారడం కొంత విస్మయన్ని కలిగిస్తుంది.కొన్నాళ్ళు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆ సేవ కార్యక్రమాల మాటున రాజకీయం చేయడం, తనను తాను నాయకుడి గా చిత్రీకరించుకోవడం, ఏదో ఒక పార్టీ నుంచి పదవులు ఆశించడం అందుకు అనుగుణంగా పార్టీలు మారడం తో ప్రజల్లో తమ వ్యక్తిత్వాన్ని తామే కించ పరుచుకున్నట్లు అవుతుంది. పదవుల కోసం పాకులాడిన రాజకీయ నాయకులను ప్రజలు ఆదరించిన దాఖలాలు చాలా తక్కువ. యువ నాయకులకు ఎలాంటి రాజకీయ సమాజం తాము చూడాలని కోరుకుంటున్నారో, తద్వారా సమాజం లో వచ్చే మార్పు ఎలా ఉంటుందో అనే సైద్ధాంతిక అవగాహన ఉండాలి .ఇలాంటి నాయకులు ప్రజల్లోకి వెళితే ముందు కొంత కష్టమైన ఆ తర్వాత ప్రజలే హారతి పడతారు. విజయాలకు ప్రజా దీవనలే మూల సూత్రం. ప్రజా సంక్షేమ ఆలోచనతో వేసే అడుగులే అత్యున్నత స్థానానికి సోపానాలు అవుతాయి. ప్రజల సంక్షేమాన్నే ప్రధాన అస్త్రంగా, నడిచే ధైర్యం తెగువ పెంచుకోవాలి.అప్పుడే ప్రత్యర్థి ఎంత పెద్ద వారైనా ప్రజలు చాలా సునాయాసంగా పట్టం కడతారు.ఈ విషయాలు గతం లో ఎన్నో సార్లు రుజువయ్యాయి.ఈ దారి లో పయనించి చిన్న గ్రామం నుంచి డిల్లీ లో కేంద్ర మంత్రులుగా ఎదిగిన ఎందరో మహా నాయకులను మనం చూడ వచ్చు. రాజకీయాల్లో రాణించాలంటే నేటి యువ నాయకులు ఇలాంటి నాయకుల చరిత్రం ను స్పూర్తిగా తీసుకోవాలి. నాయకులు ముఖ్య నాయకుడిగా ఎదిగేందుకు ఎన్నాళ్ల శ్రమించారో, గతాన్ని తిరగేస్తే అర్థ అవుతుంది. పదవి కోసం పోరాటం చేసే వారెవ్వరూ చరిత్ర పుటల్లో ఎక్కువ కాలం నిలువ లేక పోయారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ధైర్యంగా పోరాడిన వారే నాయకులు గా ఉన్నత పదవుల్లోకి చేరారు. యువ నాయకులు ఈ విషయాలను అర్థం చేసుకోవాలి. ఆ దిశ లో అడుగులు వేయాలి. అప్పుడే రాజకీయంగా స్థిరంగా ఉంటారు. ఒక్క గెలుపు, ఓటమితో లక్ష్యాలు వదిలి పదవుల ఆశ తో పార్టీలు మారడం తో వ్యక్తిగత ప్రయోజనాలకె ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చే నాయకుడిగా ముద్ర వేయబడతారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి





## బీసీ రిజర్వేషన్లకు మోకాలడ్డుతున్న బీజేపీ
## కల్వకుంట్ల కుటుంబం అంతా కేసుల్లో ఇరుకుంది
## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),అక్టోబరు05:**

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటేందుకు కార్యకర్తలు కలసికట్టుగా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు వరంగల్ ఎంపి కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడారు. సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీలు, సర్పంచ్ లు గా పోటీ చేయడానికి ఆసక్తి కలిగిన వారు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని నిరూపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. స్థా నిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం శాసన సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన 3 అర్డినెన్సీపై గవర్నర్ అమోద ముద్ర వేయకుండ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోకాలడ్డుతుందని ఆరోపించారు. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బీజేపీకి రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తొమ్మిది సం వత్సరాల పాటు రాష్ట్రంలో అధికారం వెలగబెట్టిన కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల భూములను. లక్షల కోట్ల రూపాయలను ఆ క్రమంగా సంపాదించుకున్నారని మండిపడ్డారు. అవినీతి ఆక్రమాలలో కల్వకుంట్ల కుటుంబం కూరుకపోయిందని

వారికి ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పని చేస్తుం దని, స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను స్థానికులే ఎంపిక చేసి వారిని అత్యధిక మేజార్టీతో గెలిపించాల్సిన బాధ్యతను తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు.. ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలకు సం



బంధించిన బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటూ మతతత్వ వైశ్యమ్యాలను రెచ్చగొడుతున్న బీజేపీని తరిమి కొట్టాలని, స్థానిక సం స్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ అంశాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, జనగామ, స్టేషన్ ఘనాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు శివరాజ్ యాదవ్. లావణ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు బొల్లం అజయమణికంఠ, గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొనాసీ క్రాంతికుమార్. లింగాజీ, బాషుమియా, నీలం యువరాజ్, మహ్మద్ అబ్బాస్ మియా. కావటి భాస్కర్, పర్శ సిద్దేశ్, గొరిగె రవి, లోనే శ్రావణ్ కుమార్ తదితరులు

# జర్నలిస్టులకు అండగా ఉంటా..

## -పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రారభించిన ఎమ్మెల్యే
## చింతకుంట విజయరమణ రావు

లిపెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 05 అక్షరం న్యూస్

పాత్రికేయుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే చింతకుంట
విజయరమణ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలిసి ఏర్పాటు చేసుకున్న నూతన ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతపురం కొత్తగా ఏర్పాటైన కార్యవర్గంను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. ప్రభుత్వం నుంచి జర్నలిస్ట్ లకు అందలిసిన అన్ని పథకాలను వారికి అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సినీయర్ న్యాయవాది ఉప్పు రాజు, కాంగ్రెస్ నాయకులు భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అమెరిశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ లు కొట్టె సదానందం, రాజేందర్, అంకరి ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, బెజ్జంకి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులు ఆర్మూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ గౌడ్, మర్రి సతీష్ రెడ్డి, కొయ్యడ తిరుపతి, మాచర్ల వంశీ క్రిష్ణ, తూర్పాటి శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, సాబీర్ పాషా, సంకె రాజు, నాగిశెట్టి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 5 అక్షరం న్యూస్:**
మండలంలోని లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్ బండ రవీందర్ రెడ్డి బండ మల్లారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకర్షించారు

## ఘనంగా కాకా జయంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 5 అక్షరం న్యూస్:కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 96 వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీసా రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాకా ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీసా రాజు మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించారని సోనియా గాంధీ ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య కారకులైన కాకా వెంకటస్వామి పేద ప్రజల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో చెవుల రాజయ్య, సాంబశివరావు, చెవుల దేవిక, రమ, సువర్ణ, రమ్య, మౌనిక, సుమలత, లక్ష్మి, సిద్ధార్థ, రాజేశ్వరి పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 05 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ పెద్దపల్లి కార్యాలయన్ని స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి ప్రారంభించారు అనంతరం జర్నలిస్ట్ లను అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి జర్నలిస్టులందరూ ఎమ్మెల్యే విజయరమణరావుని ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ మరియు జర్నలిస్ట్ సోదరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పలు జిల్లాల్లో జోరు వాన

### ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10 సెం.మీ
### భూపాలపల్లి జిల్లాలో పిడుగు పడి మహిళ మృతి

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం జోరు వాన కురిసింది. ఉమ్మడి కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. జగిత్యాల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత కురిసింది. ఎండపల్లిలో 8.3 సెం.మీ, మల్యాల మండలం మద్దుట్లలో 6.7 సెం.మీ వర్షపాతం నమోదైంది. కరీంనగర్ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. సైదాపూర్ మండలం వెన్కేపల్లి, తిమ్మాపూర్ మండలం రేణికుంటలో 6.4 సెం.మీ. వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాన దంచి కొట్టింది. సిరిసిల్లలో 6.4 సెం.మీ, కోనరావుపేటలో 6 సెం.మీ వర్షం కురిసింది. పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లాలో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అత్యధికంగా బషీరాబాద్ మండలంలో 7 సెం.మీ వర్షం కురిసింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజన్‌లోని. చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ తదితర మండలాల్లో 3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్‌లో 5.7 సెం.మీ వర్షం కురిసింది. కాగా, పిడుగుపాటుతో మహిళా కూలీ మృతి చెందింది. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుమ్మళ్లపల్లికి చెందిన ఇసునం లక్ష్మి(50) పత్తి చేనులో పని చేస్తుండగా పిడుగు పడి మృతి చెందింది. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో పిడుగుపాటుకు గురై దుక్కిటెద్దు మృతి చెందింది.

నేడు, రేపు తేలికపాటి వర్షాలు

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 10 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.



# మందార పువ్వులతో జుట్టుకు ఎన్నో లాభాలు

**చుండ్రు ఉండదు, జుట్టు రాలడం తగ్గుతుంది..!**



చాలా మంది తమ ఇళ్లలో మందార చెట్లను పెంచుతుంటారు. వీటిల్లో అనేక రకాలు ఉంటాయి. ఎక్కువగా ఎరుపు రంగు మందార చెట్లను పెంచుతారు. ఇవి చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపించడమే కాదు, మన జుట్టుకు కూడా ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఎరుపు రంగు మందార పువ్వులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఈ పువ్వుల్లో విటమిన్లు, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణను అందిస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారేలా చేస్తాయి. అలాగే చుండ్రును కూడా సమర్థవంతంగా తగ్గిస్తాయి. ఎరుపు రంగు మందార పువ్వులను పలు విధాలుగా ఉపయోగించడం వల్ల జుట్టుకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**మందార పువ్వుల నూనె..**

మందార పువ్వులతో తయారు చేసే ఓ నూనెను వాడితే జుట్టు ఒత్తుగా పొడవుగా పెరుగుతుంది. ఈ పువ్వుల్లో ఉండే అమైనో ఆమ్లాలు, కెరాటిన్ జుట్టును దృఢంగా మారుస్తాయి. వెంట్రుకలు చిట్లిపోకుండా రక్షిస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. 5 నుంచి 6 తాజా మందార పువ్వులను తీసుకుని శుభ్రంగా కడిగి వాటిని మెత్తని పేస్ట్‌లా చేయాలి. 1 కప్పు కొబ్బరినూనెను తీసుకుని సన్నని మంటపై కాస్త వేడి చేయాలి. అందులో ముందుగా సిద్ధం చేసుకున్న మందార పువ్వుల పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మళ్లీ వేడి చేయాలి. స్టవ్‌ను సిమ్‌లో పెట్టి 5 నుంచి 10 నిమిషాల పాటు వేడి చేస్తే నూనె నెమ్మదిగా ఎరుపు రంగులోకి మారుతుంది. తరువాత స్టవ్‌ను ఆఫ్ చేసి ఆ మిశ్రమాన్ని చల్లార్చాలి. ఆ నూనెను బాగా పిండి వడకట్టాలి. అనంతరం వచ్చే నూనెను ఓ సీసాలో నిల్వ చేయాలి. దీన్ని జుట్టు కుదుళ్లకు బాగా తగిలేలా మర్దనా చేయాలి. 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. లేదా రాత్రి పూట రాసి రాత్రంతా అలాగే ఉంచవచ్చు. తరువాత తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 2 సార్లు చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది.

**పెరుగు కలిపి..**


ఎరుపు రంగు మందార పువ్వులను తీసుకుని శుభ్రంగా కడిగి మెత్తని పేస్ట్‌లా మార్చి అందులో కొద్దిగా పెరుగు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఈ చిట్కాలను వారంలో 2 సార్లు పాటిస్తుంటే శిరోజాలకు తేమ లభిస్తుంది. శిరోజాలు పొడిబారిపోవడం తగ్గిపోతుంది. వెంట్రుకలు చిట్లిపోకుండా దృఢంగా ఉంటాయి. శిరోజాలు కాంతివంతంగా కూడా కనిపిస్తాయి. 2 టేబుల్ స్పూన్ల మందార పువ్వుల గుజ్జులో అంతే మోతాదులో కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదళ్లకు తగిలేలా బాగా పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఈ చిట్కాను పాటిస్తుంటే జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. చుండ్రు తగ్గుతుంది. శిరోజాలు కుదుళ్ల నుంచి దృఢంగా మారుతాయి.

**మందార పువ్వుల నీళ్లు..**

మందార పువ్వులను నీటిలో వేసి బాగా మరిగించి చల్లార్చాలి. అనంతరం వడకట్టాలి. ఈ నీళ్లను తలకు రాయాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే తలలో ఉండే దురద పోతుంది. చుండ్రు నుంచి బయట పడవచ్చు. శిరోజాలు కాంతివంతంగా కనిపిస్తాయి. అలాగే కొద్దిగా ఉసిరిక పొడిని తీసుకుని అందులో మందార పువ్వుల పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నేరుగా జుట్టుకు పట్టించాలి. 60 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ చిట్కాను పాటిస్తుంటే జుట్టు రాలడం తగ్గిపోతుంది. తెల్లగా ఉన్న జుట్టు సహజసిద్ధంగా నల్లగా మారుతుంది. ఉసిరిక పొడిలో ఉండే విటమిన్ సి శిరోజాలకు పోషణను అందిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా ఎరుపు రంగు మందార పువ్వులతో పలు చిట్కాలను పాటిస్తుంటే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. చుండ్రు తగ్గిపోతుంది. శిరోజాలు కాంతివంతంగా కూడా కనిపిస్తాయి.

# అవిసె గింజలలో సమృద్ధిగా ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు

**ఏ సమయంలో తింటే మేలు జరుగుతుంది..?**



ఆరోగ్యంగా ఉండాలంటే మన రోజువారి ఆహారంలో పోషకాలు కలిగిన పదార్థాలు ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే అలాంటి పదార్థాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవిసె గింజలు కూడా ఒకటి. ప్రస్తుతం చాలా మంది గింజలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. కానీ ఏ గింజలను తినాలి, ఏ సమయంలో తినాలి, ఎంత తినాలి అనే విషయాలపై సరైన అవగాహన ఉండడం లేదు. అవిసె గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే ఈ గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులో లేదా 20 గ్రాముల వరకు తినవచ్చు. ఈ విత్తనాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో లేదా సాయంత్రం స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. ఇలా ఈ గింజలను తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

అవిసె గింజలలో ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ కూడా అధికంగానే ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు రోజూ ఈ గింజలను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

**అధిక బరువు తగ్గేందుకు..**

అవిసె గింజలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే కొవ్వును కూడా శరీరం శోషించుకోదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అవిసె గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా ఈ గింజలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. పొట్ట నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రోజూ అవిసె గింజలను తింటుంటే ఎంతగానో ఫలితం లభిస్తుంది.

**మోతాదుకు మించరాదు..**

అవిసె గింజల్లో లిగ్నన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే హార్మోన్లను సమతుల్యం చేస్తాయి. హార్మోన్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ గింజలను రోజూ తింటే ఫలితం ఉంటుంది. అవిసె గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులోనే తినాలి. అధికంగా తింటే మలబద్దకం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అజీర్తి కూడా వస్తుంది. ఈ గింజలను నీటిలో నానబెట్టి తింటే చాలా సులభంగా జీర్ణం అవుతాయి. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టాల్సి ఉంటుంది. అవిసె గింజలను తింటే జీర్ణం అయ్యేందుకు నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు అవిసె గింజలను తినేముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# అంజీర్ పండ్లను అసలు రోజులో ఏ సమయంలో తినాలి..? ఎన్ని తింటే మంచిది..?

ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ముఖ్యంగా పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తింటున్నారు. అలాంటి వాటిల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. అంజీర్ పండ్లు మనకు రెండు రకాలుగా లభిస్తాయి. నేరుగా పండ్ల రూపంలో వీటిని తినవచ్చు. లేదా డ్రై ఫ్రూట్స్‌ను కూడా తినవచ్చు. అంజీర్ పండ్లు మనకు ఏడాది పొడవునా లభించవు. కానీ అంజీర్ డ్రై ఫ్రూట్స్ మాత్రం మనకు అన్ని సమయాల్లోనూ అందుబాటులో ఉంటాయి. అయితే ఆరోగ్యం కోసం అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను తినాలని తెలుసు. కానీ వీటిని అసలు రోజుకు ఎన్ని తినాలి.. ఏ సమయంలో తింటే మంచిది.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**బరువు తగ్గాలనుకుంటే..**

అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు ఈ పండ్లను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌లో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సైతం అధికంగానే ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరానికి శక్తి లభిస్తుంది. శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గిపోతాయి.

**ఎముకల ఆరోగ్యానికి..**

అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఆర్థరైటిస్, ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధ సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి అంజీర్ పండ్లు మేలు చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను తినవచ్చు. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువ. పైగా వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**ఎన్ని తినాలి, ఎప్పుడు తినాలి..?**

అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను రోజుకు 2 లేదా 3 మాత్రమే తినాలి. అధికంగా తింటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. రాత్రి పూట 3 అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను నీటిలో నానబెట్టాలి. వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా తినడం వల్ల వాటిల్లో ఉండే పోషకాల శాతం పెరుగుతుంది. పైగా ఉదయం తింటే రోజంతటికీ కావల్సిన శక్తి లభించి ఉత్సాహంగా ఉంటారు. అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక కొందరికి పొట్టలో అసౌకర్యం ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి వారు ఈ పండ్లను తినకూడదు. అంజీర్ పండ్లను తినడం వల్ల శరీరానికి ఐరన్ లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది.

# మీకు ఈ నట్స్ గురించి తెలుసా..? రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడా మనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

**గుండె సంరక్షణకు..**

టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

**డయాబెటిస్ ఉంటే..**

టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# మసాలా వంటకాల్లో వాడే పదార్థం ఇది.. దీని ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

మనం రోజూ చేసే అనేక వంటకాల్లో భాగంగా పలు రకాల మసాలా దినుసులను ఉపయోగిస్తుంటాం. ముఖ్యంగా నాన్ వెజ్ లేదా వెజిటేరియన్ మసాలా వంటలు చేసినప్పుడు కచ్చితంగా మసాలా దినుసులను వేయాల్సిందే. లేదంటే వంటకలకు చక్కని వాసన, రుచి రావు. ఇలా వంటకాలకు చక్కని వాసన, రుచిని అందించే మసాలా పదార్థాల్లో జాపత్రి కూడా ఒకటి. జాజికాయ పై పొరను ప్రత్యేకంగా తీసి దాంతో జాపత్రి తయారు చేస్తారు. ఇది ఇంకా అద్భుతమైన వాసనను, రుచిని కలిగి ఉంటుంది. కనుకనే మసాలా వంటకాల్లో జాపత్రిని కచ్చితంగా ఉపయోగిస్తారు. అయితే ఆయుర్వేద ప్రకారం జాపత్రి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**నొప్పులు, వాపులకు..**

జాపత్రి నీళ్లను సేవించడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుంది. జాపత్రిలో ఉండే కార్మినేటివ్ గుణాల కారణంగా ఇది పలు రకాల జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. విరేయనాలను అరికట్టడంలో, కడుపు నొప్పిని తగ్గించడంలో కూడా ఈ నీళ్లు పనిచేస్తాయి. జాపత్రిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో వచ్చే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తుంది. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. అలాగే బాహ్యంగా వచ్చే నొప్పులు, వాపులను తగ్గించడంలో కూడా అద్భుతంగా పనిచేస్తుంది. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

జాపత్రిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. జాపత్రిలో విటమిన్లు ఎ, సి, ఇతర సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు, వ్యాధుల నుంచి త్వరగా కోలుకుంటారు. జాపత్రి మన నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడీ వ్యవస్థను ప్రశాంతంగా మారుస్తుంది. జాపత్రి నీళ్లను సేవించడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గిపోతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

# ఉమ్మడి మండల కేంద్రంలలో మంత్రి సీతక్క పర్యటన









**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 5(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా**

ఉమ్మడి కొత్తగూడ గంగారం మండల కేంద్రాల్లో మంత్రి సీతక్క పర్యటనరానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి అన్నింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పార్టీ.. కార్యకర్త లేనిది నాయకులు నేతలు లేరు,, కార్యకర్తల సలహాల సూచనల మేరకే అధిష్టానానికి అభ్యర్థుల పేర్లను పంపడం జరుగుతుంది అధిష్టానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరి నిర్ణయించిన అందరూ దృఢ సంకల్పంతో నిస్వార్థంగా కాంగ్రెస్ పార్టీ ధ్యేయం సంకల్పం కోసం ప్రతి పార్టీ కార్యకర్త పని చేయాలి అభ్యర్థులు మన మీద నమ్మకంతో పోటీ చేస్తారు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉంటారో వారిని భారీ మెజార్టీ తో గెలిపించుకునే బాధ్యత మనది. ప్రతి కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తకు భవిష్యత్తులో మంచి రోజులు ఉంటాయి ఈరోజు పదవులు అనుభవిస్తున్న వారు ఒకనాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల పార్టీ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రభంజనం ఉన్నప్పటికీ ఉమ్మడి కొత్తగూడ గంగారం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి లో ఎంపీటీసీలు ఎంపీపీలు సర్పంచులు అత్యధిక స్థానాల్లో గెలుపొంది గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో మీరు అన్ని విజయాలతో విజయకేతనం చూపించారు మన ఉమ్మడి మండలాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పటికి రుణపడి ఉంటుంది కష్టకాలంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడ్డారు వారిని పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తుకు పెట్టుకుంటుంది మీ లాంటి కార్యకర్తల వల్లనే ఈరోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చింది బడుగు బలహీన వర్గాలను నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెట్టింది గతంలో ఎన్నడు లేని విధంగా రేషన్ కార్డులు అందజేసింది ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం అందించిన ఘనత మన ప్రజా ప్రభుత్వం..కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు అందించిన ఘనత మన ప్రభుత్వం కు మాత్రమే ఘనత చెందుతుంది ఆరోగ్యశ్రీ అంబులెన్స్ ఫీజు రియంబర్స్ ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను అత్యధికంగా అందించిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది మన ప్రజా ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత.. వ్యవసాయ రంగంకు అత్యధిక ప్రాధాన్యత ప్రజా ప్రభుత్వంలో పంచవర్ష ప్రణాళిక ఏర్పాటు చేసుకొని మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది వ్యవసాయ రైతులకు అనేక సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్తు సబ్సిడీ ధరలకు వ్యవసాయ రంగం పనిముట్లు.ఏకకాలంలో రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఇలా చెప్పకుండా పోతే రైతులకు మహిళలకు ప్రణాళికలో ప్రాధాన్యత కల్పించారు

గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన ఘనత.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం .రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి !

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సలహాలు సూచనల మేరకే అభ్యర్థులను అధిష్టానం ప్రకటిస్తుంది ప్రతి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవాలి అని అన్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులు లై కాంగ్రెస్ పార్టీలో చేరినారు వీరికి మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా ుప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు..రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు గ్రమ కమిటీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఇర్ప లింగస్వామి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 5(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం పోలారం లో కాంగ్రెస్ పార్టీ కుటుంబం కు చెందిన ఇర్ప లింగస్వామి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు వారి కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని సంక్షేమ పథకాల్లో భాగంగా మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్, డైరెక్టర్ వజ్జ జంపయ్య తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు చెరువులను తలపిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి

**ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్.)**

మండలంలోని ఆదివారం కురిసిన భారీ వర్షానికి చెరువు ను తలపిస్తున్న ఓదెల రైల్వే అండర్ బ్రిడ్జి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది నిత్యం వందలాది వాహనాలు వివిధ గ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. వర్షపు నీటితో పూర్తిగా నిండిపోయిన అండర్ బ్రిడ్జితెలియక ఎవరన్న వెళితే ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయి. కొమిర. పోత్కపల్లి ఇందుర్తి గుంపుల మరియు కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలు వురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



# రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 05 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్కా రాజేశ్వరరావు–సుజాతలను ఆదివారం మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు. కరీంనగర్ కెమిస్ట్రీ భవన్ లో జరిగిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు కొప్పుల రవీందర్ రావు–అనిత పాల్గొన్నారు.

# మృతి చెందిన యువ డాక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)**

కొమిర గ్రామానికి చెందిన సందీ సాయి కృష్ణారెడ్డి ఎంబిబిఎస్ హైదరాబాద్ గాంధీ హాస్పటల్లో ట్రైనింగ్ చేస్తున్న తరుణంలో చదువు ఒత్తిడి తట్టుకోలేక మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మృతి చెందిన సాయి కృష్ణారెడ్డి తండ్రి సంపత్ రెడ్డిని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు

# విష జ్వరంతో వివాహిత మృతి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 05 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన చిందం శారద (38) సంవత్సరాల అనే వివాహిత విష జ్వరంతో ఆదివారం తెల్లవారు జామున హాస్పిటల్లో చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలు శారద విష జ్వరంతో బాధపడుతు కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ లో చేరగా పది రోజుల నుండి చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలు భర్త శంకర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. మృతురాలికి ఒక కూతురు కలదు. మృతురాలు శారద మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శారద మృతి పట్ల మాజీ జెడ్పిటిసి మేదరబోయిన శారద – కుమార్ యాదవ్, గంట వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, పద్మ – తిరుపతి, పల్లె ప్రతిమ పివి రావు, మాజీ ఎంపీటీసీలు, ముత్యాల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, మహేష్, మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్, విజ్జగిరి రాజు, సిద్ధం మురళీకృష్ణ, విజ్జగిరి భూమన్న, నాగుల శ్రీనివాస్, పిట్టల రాజమౌళి, కుంట శ్యాం కుమార్ ,సిద్ధం రాము, పెరుమాండ్ల ప్రసాద్, కుంట సమ్మయ్య, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# గంగారం మండలం లో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు పంచిన బిఆర్ఎస్ నాయకులు









**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 5(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటివరకు ఒక్కో వ్యక్తికి ఎంత బాకీ పడ్డదో తెలియచేస్తూ గంగారం మండలంలోని గ్రామాల్లో స్థానిక, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి బాకీ కార్డు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మీ వద్దకు వచ్చినప్పుడు వాళ్ళు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించాలని, బాకీ కార్డులు చూపించి ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, ఉమ్మడి మండల సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, రిటైర్డ్ టీచర్ జిల్లా నాయకులు సువర్ణ పాక జగ్గారావు, లోడి వెంకన్న, జాజ్జరి నర్సింగరావు, సోషల్ మీడియా ఇన్చార్జ్ జనగం రవి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చెయ్యాలి,స్థానిక ఎన్నికలల్లో సత్తా చాటాలి : మంత్రి సీతక్క

**అభివృద్ధి, సంక్షేమమే ఈ అభ్యర్థుల గెలుపు లక్ష్యం...ప్రజాసేవలో అంకితభావం అభ్యర్థిలను గెలిపించుకుందాం... ఈసీ ఇచ్చిన రిజర్వేషన్లపై మాపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు... గంగారం మండలం సమగ్రాభివృద్ధి దిశగా పయనిస్తోంది...**





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 5()**

గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు, ఈ సందర్భముగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి, అభివృద్ధి సంక్షేమమే ఈ అభ్యర్థుల గెలుపు లక్ష్యం, ప్రజాసేవలో అంకితభావం ఉన్న అభ్యర్థులను గెలిపించుకుందాం అదేవిధంగా ఈసీ ఇచ్చిన రిజర్వేషన్లపై మాపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారు. గంగారం మండలం నుండి కామరాం వరకు డబల్ రోడ్డు పనులు ప్రారంభించామని , గ్రామ గ్రామన సిసి రోడ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ రుణాలు వేల కోట్ల నిధులు, మేడారం కు 150 కోట్లు, మండలంలో బ్రిడ్జిల నిర్మాణానికి 8 కోట్లు, కొత్త రేషన్ కార్డులు, 50వేల పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పరుగెత్తుతుందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ప్రజలకు ఇప్పటికి బాకీ పడ్డారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి,కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య,గంగారాం మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ జెడ్పిటిసి ఈసం రమ సురేష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు కొమురయ్య, యూత్ అధ్యక్షులు ముడిగె విజయ్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండాగాని శ్రీధర్, కో ఆప్షన్ ఎస్ కే సయ్యద్, సీనియర్ నాయకులు శంబయ్య, పోతయ్య, జిల్లా నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆధార్ సేవల సవరించిన ఛార్జీల వివరాలు ప్రతి కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/5 అక్టోబర్/ అక్షరం న్యూస్:**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ( యు ఐ డి ఏ ఐ ) ఆధార్ సేవలపై సవరించిన కొత్త రుసుములు 2025 అక్టోబర్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని అన్నారు. ప్రజలకు ఈ మార్పులపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అన్ని ఆధార్ సేవా కేంద్రాల్లో కొత్త రుసుముల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఫింగర్ప్రింట్, ఐరిస్, ఫోటో) కోసం రేట్లు ఇలా ఉన్నాయి: 5–7 ఏళ్ళ పిల్లలకు ఒకసారి అప్‌డేట్ చేయడం ఫ్రీ, 15–17 ఏళ్ళ పిల్లల కోసం ఒకసారి ఫ్రీ. మిగతా సందర్భాల్లో రూ 125 వసూలు అవుతుంది.డెమోగ్రాఫిక్ అప్‌డేట్ అంటే పేరు, లింగం, జన్మతేదీ, చిరునామా, మొబైల్, ఇమెయిల్ వంటి వివరాలను మార్చడం. బయోమెట్రిక్ అప్‌డేట్ తో పాటు చేస్తే ఫ్రీ, వేరుగా చేస్తే 75 రూపాయలు వసూలు. డాక్యుమెంట్ అప్‌డేట్ అంటే ఐడి, చిరునామా డాక్యుమెంట్స్ సమర్పించడం. మై ఆధార్ పోర్టల్ ద్వారా చేస్తే ఫ్రీ, ఎన్‌రోల్మెంట్ సెంటర్ ద్వారా చేస్తే 75 రూపాయలు వసూలు.హెూమ్ ఎన్‌రోల్మెంట్ సర్వీస్ కోసం ఫీజు 700 రూపాయలు . ఒకే చిరునామాకు బహుళ మంది తీసుకుంటే మొదటి వ్యక్తికి 700 రూపాయలు, మిగతా వ్యక్తులకి 350 చార్జ్. ఆధార్ డౌన్‌లోడ్ చేసి ముద్రించుకోవడానికి రూ.40 చెల్లించవలసి ఉంటుంది అని అన్నారు.జిల్లా ప్రజలు ఆధార్ సంబంధిత సేవల కోసం కేవలం అధికారిక ఆధార్ సేవా కేంద్రాలు లేదా గుర్తింపు పొందిన సెంటర్లను మాత్రమే వినియోగించాలనీ, ప్రజల్లో ఏ విధమైన అపోహలు లేకుండా సవరించిన రుసుములపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.


## తుమ్మ సరోజన పాడేమోసిన మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జాటోతు హరీష్ నాయక్

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 5/అక్షరం న్యూస్ :-**



కేసముద్రం మున్సిపాలిటీ లోని కిష్టాపురం చెందిన తుమ్మ రాజా బాబు, పరమేశ్వరు తల్లి అయిన తుమ్మ సరోజన ఆదివారం మృతి చెందగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కేసముద్రం మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జాటోతు హరీష్ నాయక్ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది అలానే వారి మృతురాలి పడేమోశారు. అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని ఈ సందర్భంగా వేడుకోవడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ తరుపున కేసముద్రం మండలం జేడ్పిటిసి అభ్యర్థిత్వానికి వాంకుడోత్ భూమిక దరఖాస్తు




**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 5/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మండలం ఎస్టి మహిళ రిజర్వేడ్ జేడ్పిటిసి స్థానానికి భారతీయ జనతా పార్టీ తరుపున అవకాశం ఇవ్వాలని కేసముద్రం మండలం మర్రి తండా గ్రామపంచాయితీకి చెందిన ఉన్నత విద్యావంతురాలు వాంకుడోత్ భూమిక నరేష్ ఆదివారం మానుకోట జిల్లా కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాజీ ఎంపి అజ్మీర సీతారం నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు,కేసముద్రం మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి మేరెడ్డి సురేందర్ లకు దరఖాస్తు చేసుకున్నట్లు భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిదముగా కేసముద్రం మండల పరిధిలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు దాదపు పదిహేను మందికి పైగా ఆశావహులు తమకు అవకాశం కల్పించాలని పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి వచ్చి పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. కేసముద్రం మండలంలోని జేడ్పిటిసి,అత్యధిక ఎంపిటిసి స్థానాలను గెలిచి ఎంపిపి పీఠాన్ని కైవసం చూసుకుంటామనె ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి,గాంతి వెంకట్ రెడ్డి మల్యాల రాములు , వాంకుడోత్ నరేష్,నూనావాత్ వెంకన్న,మంద యుగెంధర్,భుక్య బాలాజీ,భూక్య కోటి,పాల్తియా సీతారం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర రథోత్సవములో సీనియర్ సిటిజనులకు ప్రత్యేక ఉచిత దర్శనం కల్పించాలి

**–ఆలయ ఈవోకు వినతి పత్రం సమర్పించిన సీనియర్ సిటిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరు బుచ్చయ్య**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 5 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణంలో ఈనెల 7వ తేదీన జరగబోయే శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవము పున్నమి రోజున సీనియర్ సిటిజనులకు ప్రత్యేక ఉచిత దర్శనం కల్పించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య ఆలయ ఈవో మారుతి రావుకు ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. సీనియర్ సిటిజనులు బిపి షుగర్లతో సామాన్య భక్తుల వరుసలో ఎక్కువసేపు నిలబడితే అస్వస్థకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. కావున సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక ఉచిత దర్శనం ఏర్పాటు చేయాలని వినతి పత్రములో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య, కోశాధికారి దొంత దేవదాసు, కార్యదర్శి గౌరీశెట్టి ఆనందం పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కాక



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 05 (అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కాక 96 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని స్వర్గీయ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీకి ఒక దిక్సూచి అని తాను పేద ప్రజల కోసం ఎప్పుడు ముందుండి కొట్లాడే వ్యక్తిని చిన్ననాటి నుంచి మొదలుకొని సమాజంలోని బడుగు బలహీన. వర్గాల అభివృద్ధి కోసం తపిస్తూ జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు వెంకటస్వామి అని అన్నారు స్వర్గీయ వెంకట స్వామి కేంద్ర మంత్రిగా రాష్ట్ర మంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు శిరస్మరణీయమని అన్నారు ప్రధానంగా కార్మికుల కోసం ఆయన ప్రత్యేకంగా తెచ్చిన చట్టాలు సమాజంలో తాడిత పీడిత ప్రజల కార్మికుల పెద్ద ఎత్తున ఉపయోగపడ్డాయని అన్నారు గడ్డం వెంకటస్వామి కాకుండా గుడిసెల వెంకటస్వామి అంటేనే చాలా ఇష్టమని దాదాపు పెద్దపెల్లి నియోజకవర్గం ఎన్నో పర్యాయాలు అభివృద్ధి చేసిన గుడిసెల వెంకటస్వామి అంటేనే చాలా మందికి తెలుసు అని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి మలిదశలో ఆయన చేసిన పోరాట మరువలేనిదని అన్నారు వెంకటస్వామి ఆశయాల మార్గాలను అనుసరిస్తూ సమాజానికి మనమంతా పునరంగితం కావడమే వెంకటస్వామికి ఘనమైన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాటూరి రవి సాతూరి రవి సీనియర్ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలకల సాగర్ రెడ్డి వంగ రవీందర్ యాదవ్. అలుగువెల్లి రవీందర్ రెడ్డి హరీష్ పని సదయ్య రాపల్లి రాజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఆదివారహా దేవాలయానికి వీల్ చైర్, గ్రైండర్ అందించిన లక్ష్మణ్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 05 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆడప. లక్ష్మన్ కమాన్ పూర్ లోని "ఆది వారాహ స్వామి" దేవాలయానికి తన వంతుగా విరాళం అందించారు. గుడికి రూ.10 వేల విలువ చేసే వీల్ చేయిర్ (వృద్ధులు– వికలాంగులకు గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేయుటకు), మిక్సర్ – గ్రాయిండర్ (అన్న దాన కార్యక్రమం చేయు వంట శాల కొరకు) అందచేశారు. ఈ కార్యక్రమంలో వేగోలపు మల్లగౌడ్ పాల్గొన్నారు. లక్ష్మన్ ను స్థానిక మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అభినందించారు.

# టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దు.. మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశాలు



భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ భారత ప్రభుత్వం మీడియా సంస్థలకు ఒక ముఖ్యమైన సూచన చేసింది. టీవీ ప్రసారాల్లో ఎయిర్ రైడ్ (వైమానిక దాడి) సైరన్ల శబ్దాలను ఉపయోగించవద్దని కోరింది. పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని.. సైరన్‌లను ఉపయోగించి ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు తలెత్తకుండా చూడాలని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ మరియు హోమ్ గార్డ్స్ ఈ మేరకు ఒక సలహా జారీ చేసింది. 1968 నాటి సివిల్ డిఫెన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు మినహా ఇతర వార్తా ప్రసారాలలో ఈ సైరన్ శబ్దాలను వాడవద్దని అన్ని మీడియా ఛానళ్లకు ఆదేశాలు జారీ చేసింది.సాధారణంగా వార్తా కార్యక్రమాల్లో ఇలాంటి సైరన్ శబ్దాలను ఉపయోగిస్తే, ప్రజలు వాటిని అలవాటుగా తీసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా నిజమైన వైమానిక దాడి జరిగినప్పుడు కూడా అది సాధారణ విషయమని భావించి అప్రమత్తంగా ఉండకపోవచ్చని హెచ్చరించింది.ప్రస్తుతం భారత్–పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ సూచనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొన్ని వార్తా ఛానళ్లు ఉద్రిక్తతను మరింతగా చూపించేందుకు తమ ప్రసారాల్లో ఇలాంటి భయానకమైన శబ్దాలను వాడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కేవలం అవగాహన కార్యక్రమాల కోసమే సైరన్ శబ్దాలను ఉపయోగించాలని ప్రభుత్వం కోరింది. తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలని కూడా సూచించింది.

## అప్పుడు మేకపోతు గాంభీర్యం.. ఇప్పుడు భయం భయం.. ఉద్రిక్తతలపై మాటమార్చిన పాకిస్థాన్



భారత సైన్యం తమపై దాడిచేస్తే ఎదురుదాడికి దిగుతామని ఇటీవల మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాకిస్థాన్ ఇప్పుడు మాట మార్చింది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్‌శనివారం మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇరుదేశాల మధ్య దాడులవల్ల పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి కుదేలవుతుందని, ప్రజల పరిస్థితులు అధ్వాన్నంగా మారే ప్రమాదం ఉందని ఇషాక్ దార్ అన్నారు. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని దార్ అన్నట్లు అక్కడి అధికారిక వర్గాలు తెలిపాయి.భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయిదాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.గురువారం రాత్రి నుంచి పాకిస్థాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాలపైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది.

## ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో.. ఇండోర్ స్టేడియానికి బాంబు బెదిరింపు



భోపాల్: సరిహద్దుల్లో పాకిస్థాన్ దాడులను 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ తిప్పికొడుతున్నది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఇండోర్‌లోని హొల్కర్ స్టేడియాన్ని పేల్చివేస్తామంటూ మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఎంపీసీఏ) కార్యదర్శికి ఈమెయిల్ అందింది. దీంతో ఆ సంస్థ వెంటనే అప్రమత్తమైంది. పోలీసులకు సమాచారం ఇచ్చింది.కాగా, పోలీసులు వెంటనే స్పందించారు. పోలీస్ బృందాలు, బాంబు స్క్వాడ్‌లు హొల్కర్ స్టేడియానికి చేరుకున్నారు. స్టేడియం ప్రాంగణాన్ని ఐదు గంటలపాటు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువు లభించలేదని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో బెదిరింపు ఈమెయిల్‌గా భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ స్క్వాడ్‌తో కలిసి నకిలీ ఈ మెయిల్ మూలాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఉద్రిక్తతలు తొలిగేందుకు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం : చైనా



భారత్ – పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో సూచించింది.'భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను మేం నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని, ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చైనా తన ప్రకటనలో పేర్కొంది. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. దాంతో భారత్– పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి..

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్లపై నిషేధం




**హైదరాబాద్ – అక్షరం న్యూస్: ప్రతినిధి**

శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు.

భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్టు హైదరాబాద్ సీపీ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, భారీ ధ్వనులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు. ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# రాజ్యాంగం ప్రకారం సమీక్షించలేం

### ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చింది -వనరులు, నిధుల్లేకుండా పార్టీల హామీలు కానీ, రాజ్యాంగం ప్రకారం సమీక్షించలేం -రిటైర్మెంట్ బెనిఫిట్లు అందలేదన్న ఓ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యలు -10 రోజుల్లో సర్కార్ చెల్లించాలని ఆదేశం




**హైదరాబాద్ – అక్షరం న్యూస్: ప్రతినిధి**

ప్రభుత్వాల ఉచిత పథకాలపై రాష్ట్ర హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి నిధులు, ఆదాయ వనరుల్లేకుండానే ఆర్థికంగా భరించలేని ఉచిత పథకాలను రాజకీయ పార్టీలు ప్రకటించడంతో దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని జస్టిస్ నగేశ్ భీమపాక సారథ్యంలోని ఏకసభ్య బెంచ్ పేర్కొంది. ఉచిత పథకాల అమలుతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ప్రజలు, సభ్య సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపింది. 40 ఏళ్ల సర్వీసు పూర్తి కావడంతో అసిస్టెంట్ ఇంజినీర్‌గా రిటైరైన ఏ.నరేందర్‌రెడ్డి తనకు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు చెల్లించడం లేదని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. పిటిషనర్‌తోపాటు రిటైరైన ఉద్యోగుల తరపు న్యాయవాదులు వాదిస్తూ.. ఉచిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని ఆరోపించారు. పరిపాలన పేరుతో ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, రుణ మాఫీ, రాయితీలు తదితర పేర్లతో అమలు చేస్తున్న ఉచిత పథకాలకే భారీగా నిధులు ఖర్చు చేస్తున్నదని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతోందన్నారు. కానీ, రిటైరైన ఉద్యోగుల బెనిఫిట్లు మాత్రం చెల్లించడం లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. రాజ్యాంగంలోని 226వ అధికరణం ప్రకారం.. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని, అవి న్యాయ సమీక్ష కిందకు రావని వ్యాఖ్యానించింది. అయితే, ఉచిత పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ఆలోచి ంచాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. పిటిషనర్‌కు రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్లు పది వారాల్లో చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలిస్తూ పిటిషన్ విచారణను ముగించింది. కాగా, మెడికల్ ఏజ్ ఆధారంగా వికలాంగ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ ఇచ్చి తొలగించలేరని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. సిరికొండ మల్లేశ్ సహా పలువురు వ్యక్తులు తమను ఏకపక్షంగా ప్రభుత్వం తొలగించిందని ఆరోపిస్తూ దాఖ లు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. మెడికల్ ఏజ్ ఆధారంగా ఉద్యోగుల తొలగింపు చెల్లదని

# ఈదండి.. ఆడండి..

### కేపీహెచ్‌బీలో అందుబాటులోకి ఇండోర్ స్టేడియం
### - తక్కువ ఫీజుతో స్విమ్మింగ్, షటిల్ బ్యాడ్మింటన్
### - ప్రస్తుతం పురుషులకే
### - త్వరలో పిల్లలు, మహిళలకు స్విమ్మింగ్ అవకాశం

**హైదరాబాద్ – అక్షరం న్యూస్: ప్రతినిధి**

కేపీహెచ్‌బీలో క్రీడాభిమానులకు ఇదొక శుభవార్త. అతి తక్కువ ఫీజులతో అందుబాటులోకి వచ్చిన ఇండోర్ స్టేడియం ఇప్పుడు స్విమ్మింగ్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి ఆటలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం స్విమ్మింగ్ అవకాశం పురుషులకు మాత్రమే ఉన్నా.. త్వరలోనే మహిళలు, పిల్లలు కూడా అవకాశం కల్పిస్తామని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు.అందుబాటులోకి స్విమ్మింగ్‌పూల్, బ్యాడ్మింటన్..కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్‌పూల్, షటిల్ బ్యాడ్మింటన్ ఆడే అవకాశం ఉంది. గంటకు 50 మంది స్విమ్మింగ్, ఒక్కో బ్యాడ్మింటన్ కోర్టులో గంటకు ఆరుగురు చొప్పున నాలుగు కోర్టుల్లో కలిపి 24 మంది ఆడవచ్చు. ఐదేళ్లుగా ప్రైవేటుతో నడిచిన కేంద్రాన్ని గత నెలలో జీహెచ్‌ఎంసీ స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం ఇందులో ఫీజులు చాలా తక్కువగా ఉన్నాయి. స్విమ్మింగ్‌కు నెలకు రూ.500, షటిల్ బ్యాడ్మింటన్‌కు రూ.1000గా నిర్ణయించారు.రోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు స్విమ్మింగ్, సాయంత్రం 7 నుంచి 9 వరకు పెద్దలు షటిల్ బ్యాడ్మింటన్ ఆడుకోవచ్చు. ప్రతి సోమవారం స్టేడియానికి సెలవు ఉంటుంది.

స్టేడియానికి వచ్చే వారికి వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం స్విమ్మింగ్‌పూల్‌లో పురుషులకు మాత్రమే అవకాశం కల్పించారు. అతి త్వరలో పిల్లలు, మహిళలకు అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. చిన్నారులకు ఈత నేర్పడం కోసం ప్రత్యేకంగా కోచ్‌లను నియమిస్తామని పేర్కొంటున్నారు.స్టేడియాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. ప్రస్తుతం ఈ స్టేడియం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నడుస్తోంది. గతంలో అధిక చార్జీలు ఉండేవి. ప్రస్తుతం అందులో నాలుగోవంతు చెల్లిస్తే సరిపోతుంది. స్విమ్మింగ్ చేయాలనుకునే వారు, షటిల్ బ్యాడ్మింటన్ ఆడాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



# ఆరోగ్యం- మహాభాగ్యం

## బరువు తగ్గాలనుకుంటున్నారా..? అయితే ఇలా చేయండి..!



పాలు, తేనె కలిపి తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పాలలో ప్రోటీన్, తేనెలో సహజమైన చక్కెర ఉండటంతో ఇది ఆకలి నియంత్రణ చేస్తుంది. తేనెలో ఉన్న యాంటీ-ఆక్సిడెంట్లు కొవ్వును నియంత్రించి, శరీర బరువును తగ్గించేందుకు సహాయపడతాయి. రోజూ తేనె కలిపిన పాలు తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పాలు ఆరోగ్యకరమైనవి పైగా పోషకాలతో కూడా నిండి ఉంటుంది. అందుకే వైద్యులు అందరికీ రోజుకు ఒక కప్పు పాలు తాగాలని సూచిస్తారు. పిల్లల నుండి పెద్దవాళ్ల వరకు అందరికీ పాలు అవసరం. కొందరు సాధారణ పాలు తాగుతారు. మరికొందరు దానికి చక్కెర కలుపుతారు. కొంతమంది పాలలో పసుపు కలిపి తాగుతారు. అదే విధంగా పాలలో తేనె కలిపి తాగేవారు కూడా ఉన్నారు. పాలలో చక్కెరకు బదులుగా తేనె కలపడం ఆరోగ్యానికి మంచిది. దీని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.బరువు తగ్గడానికి ఎలా సహాయపడుతుంది..?పాలు ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. తేనె సహజ చక్కెరను అందించి తీపి పదార్థాల పట్ల ఉన్న ఆసక్తిని తగ్గిస్తుంది.తేనెలో ఉన్న ప్రత్యేక పదార్థాలు మెటాబాలిజాన్ని కొంచెం పెంచగలవని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.చక్కెర ఉన్న డ్రింక్స్ కు బదులుగా పాలు, తేనెను తీసుకోవడం వల్ల మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది.ఆరోగ్య ప్రయోజనాలుమనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి రోగనిరోధక శక్తి ఉండాలి. పాలు, తేనె కలిపి తాగడం వల్ల ఈ శక్తి పెరుగుతుంది. పాలలో ఉన్న ప్రోటీన్, కాల్షియం, తేనెలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు అనేక రకాల రోగాల నుండి మనల్ని రక్షిస్తాయి.ప్రస్తుత రోజుల్లో బరువు పెరగడం చాలా మందికి సమస్యగా మారింది. దీన్ని తగ్గించడానికి చాలా మంది వివిధ మార్గాలు ప్రయత్నిస్తున్నారు. పాలు, తేనెను కలిపి తాగడం వల్ల కొవ్వు కరగడంలో సహాయపడుతుంది. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గినట్లు అనిపిస్తుంది. తేనెలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి.ప్రస్తుత జీవన విధానంలో పలు కారణాల వల్ల చాలా మంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మీరు ఒత్తిడిలో ఉంటే పాలు, తేనె మంచి సహజ ఔషధంగా పనిచేస్తాయి. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. పైగా మనసుకు ప్రశాంతత లభిస్తుంది. పాలలో ఉన్న కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. తేనె నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.మీకు శ్వాస సంబంధిత సమస్యలు ఉంటే. పాలు, తేనె కలిపి తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఇది దగ్గు, శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.చర్మం మసకబారితే పాలు, తేనెను కలిపి తాగడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఇది చర్మానికి సహజమైన కాంతిని అందిస్తుంది. ఇలా పాలు, తేనెను కలిపి తాగడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెరగడం, మానసిక ఒత్తిడి తగ్గడం వంటి లాభాలు లభిస్తాయి. కాబట్టి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ప్రతిరోజూ పాలలో తేనె కలిపి తాగండి.

## మీరు మటన్, చికెన్ లివర్స్ ని ఇష్టంగా తింటున్నారా..! అయితే ఇది మీ కోసమే..!



చికెన్, మటన్ లివర్ పోషక విలువలతో శరీరానికి మేలు చేస్తాయి. వీటిలో ప్రోటీన్, ఐరన్, సెలీనియం, విటమిన్ బి12, ఫోలెట్, విటమిన్ ఎ లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తహీనత నివారణ, మెదడు ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపు వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అయితే అధికంగా తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రావచ్చు అంటున్నారు నిపుణులు. నాన్ వెజిటేరియన్ లో చికెన్, మటన్ లివర్ ప్రత్యేక రుచి కారణంగా చాలా మంది తినడానికి ఇష్టపడుతారు. లివర్ ఫ్రై, లివర్ కర్రీ, లివర్ గ్రేవీ వంటివి ఇష్టంగా తింటుంటారు. కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు, నష్టాలను తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. చికెన్ లివర్ అనేక పోషకాలకు అద్భుతమైన మూలం. ఇందులో ప్రోటీన్, ఐరన్, సెలీనియం, విటమిన్ బి12, ఫోలెట్, విటమిన్ ఎ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి12 మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంది. సెలీనియం కేన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చికెన్ లివర్ రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనం కలిగించే అవకాశం ఉంది. అంతేకాకుండా ఫోలెట్ లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలను కలిగి ఉంటుంది. ఉడికించిన చికెన్ లివర్ తినడం వల్ల కొవ్వు శాతం తక్కువగా ఉండి బరువు పెరగకుండా ఉంటుంది. మటన్ లివర్ అంటే కూడా చాలా మంది ఇష్టపడుతారు. ఇందులో విటమిన్ ఎ, డి, బీ12, ఐరన్, జింక్, పొటాషియం, రాగి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మటన్ లివర్ రక్తహీనతను నివారించడంలో శరీరంలోని ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచే పనితీరును అందిస్తుంది. విటమిన్ బీ12 రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. మటన్ లివర్‌లో ఉండే ఖనిజాలు శరీర ఎంజైమ్ పనితీరును మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటాయి. ఈ చికన్, మటన్ లివర్స్ ని అధికంగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. గుండె వ్యాధులు, కొలెస్ట్రాల్ సమస్యలు, ఫ్యాటీ లివర్ ఉన్నవారు లివర్ తో చేసిన వంటకాలను ఎక్కువగా తీసుకోకూడదు. అలాగే కిడ్నీ వ్యాధులు ఉన్నవారు కూడా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. లివర్ తినే సరైన పద్ధతి లివర్‌ను ఎక్కువగా ఫ్రై చేయకుండా ఉడికించి కూరగాయలతో కలిపి తినడం మంచిది. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే తినడం ఉత్తమం. మటన్ లివర్, చికెన్ లివర్ కంటే ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నప్పటికీ లిమిటెడ్ గా తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## వావ్.. స్టార్ ఫ్రూట్స్ తింటే ఇన్ని లాభాలా..? తెలిస్తే షాకవుతారు..!



కంటి చూపు మెరుగు పడటానికి సహాయం చేస్తుంది. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కళ్లలో శుక్లాలు రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనివల్ల మెదడు ఉత్తేజకరంగా మారి యాక్టివ్‌గా పనిచేస్తుంది. మిమ్మల్నీ ఉత్సాహంగా ఉంచుతుంది. మార్కెట్‌లో మనకు ఎన్నో రకాల వెరైటీ ఫ్రూట్స్ అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా శీతాకాలంలో మరిన్ని రకాల పండ్లు నోరూరిస్తుంటాయి. చాలా మంది ఈ పండ్లను కొని తినడానికి ఆసక్తి చూపుతుంటారు. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. ఇది నక్షత్ర ఆకారంలో ఉండి, పసుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఈ పండు రుచిలో మాత్రమే కాదు.. ఆరోగ్యపరంగా మనకు ఎన్నో లాభాలను అందిస్తుందని మీకు తెలుసా.? స్టార్‌ఫ్రూట్‌ని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందుతారని నిపుణులు చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్ రుచిలో తియ్యగా ఉండి క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకుంటే ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహార శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గిపోతుంది. కాబట్టి బరువు తగ్గాలని కోరుకునే వారికి ఈ పండ్లు ఉత్తమమైన ఎంపిక అని చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్‌లోని విటమిన్ బి6 శరీరమెటబాలిజంనుపెంచుతుంది. అందువల్ల క్యాలరీలు వేగంగా ఖర్చయ్యి కొవ్వు తగ్గిపోతుంది . స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో సీజనల్ వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.ఇంకా,ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, చర్మం పగలకుండా ఉంటుంది. 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో సుమారు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,అసిడిటీ నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఈ పండ్లలో పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది,ఇది రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. రక్త నాళాల్లోని అడ్డంకులను ,హైబీపీ ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూడటానికి సహాయం చేస్తుంది.




## మూడో రోజూ లాభాలే..

### 19,550 ఎగువకు నిఫ్టీ





ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడోరోజూ పరుగులు తీశాయి. ఉదయం కాస్త ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించాయి. కానీ, కాసేపటికే కోలుకొని సానుకూలంగా కదిలాయి. మధ్యలో కాస్త తడబడినప్పటికీ.. తిరిగి పుంజుకొని లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ఒకింత కట్టడి చేశాయి.ఉదయం సెన్సెక్స్ 65,671.60 దగ్గర లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,831.70 వద్ద గరిష్ఠాన్ని.. 65,601.47 దగ్గర కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 152.12 పాయింట్ల లాభంతో 65,780.26 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,564.65 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,587.05- 19,525.75 మధ్య ట్రేడైంది. చివరకు 44.90 పాయింట్లు లాభపడి 19,573.70 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.03 దగ్గర నిలిచింది.సెన్సెక్స్30 సూచీలో సన్‌ఫార్మా, టైటన్, ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్, కోటక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాల్లో స్థిరపడ్డాయి.మార్కెట్‌లోని ఇతర విషయాలు.. ప్రభుత్వరంగ సంస్థలైన ఐఆర్‌ఎఫ్‌సీ, ఎంఎంటీసీ షేర్లు గత మూడు రోజుల్లో 50 శాతానికి పైగా లాభపడ్డాయి. మంగళవారం కూడా ఆ జోరు కొనసాగింది. ఐఆర్‌ఎఫ్‌సీ 8.32 శాతం లాభంతో రూ.72.25 వద్ద ముగిసింది. ఎంఎంటీసీ 20 శాతం పెరిగి రూ.63 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకాయి. ఈరోజు మీడియా రంగ షేర్లు రాణించాయి. డిష్‌టీవీ, నజారా, నెట్‌వర్క్ 18 షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. సైయెంట్, సైయెంట్ డీఎల్ఎం షేర్లు ఈరోజు రాణించాయి. ఈ జంట షేర్లు 19 శాతానికి పైగా పెరిగి జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సైయెంట్ షేర్లు ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 140 శాతం వరకు పెరిగాయి. సైయెంట్ డీఎల్ఎం షేరు 179 శాతం పుంజుకున్నాయి. రూ.700 కోట్ల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని జుపిటర్ వేగన్స్ వెల్లడించింది. సంస్థ షేరు ఈరోజు 5 శాతం పెరిగి రూ.397.40 వద్ద స్థిరపడింది.

## ఎలాన్ మస్క్‌ను చంపేస్తారేమో.. తండ్రి ఆందోళన!



టెస్లా, ఎక్స్ (ట్విటర్) అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను చంపేస్తారేమోనంటూ స్వయంగా ఆయన తండ్రి ఎరాల్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు.ఎలాన్ మస్క్ అమెరికా ప్రభుత్వ నిర్ణయాలను పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తున్నారంటూ 'ది న్యూ యార్కర్' ప్రచురించిన ఓ కథనాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ది న్యూ యార్కర్ 'ఎలాన్ మస్క్ షాడో రూల్' పేరిట ఓ కథనాన్ని ప్రచురించింది. అంతరిక్షం, ఉక్రెయిన్, సామాజిక మాధ్యమాలు, విద్యుత్ వాహనాల వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై మస్క్ పెద్ద ఎత్తున ప్రభావం చూపుతున్నారని పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధంలో మస్క్ స్టార్‌లింక్ ఉపగ్రహ సేవలు ఎంత కీలకంగా వ్యవహరించాయో కూడా పత్రిక ఉటంకించింది. మరోవైపు 'విదేశాలతో మస్క్ సంబంధాలను పరిశీలించాల్సి ఉంది' అంటూ ట్విటర్ కొనుగోలు సమయంలో అధ్యక్షుడు బైడెన్ చేసిన వ్యాఖ్యలనూ న్యూ యార్కర్ ఈ సందర్భంగా గుర్తు చేసింది.
ఈ కథనాన్ని ఉద్దేశిస్తూ.. ఇది ఎలాన్ మస్క్‌పై దాడే అని ఎరాల్ 'ది సన్' మీడియాతో మాట్లాడుతూ ఎరాల్ అన్నారు. "షాడో ప్రభుత్వ" మద్దతుతోనే ఇది జరుగుతోందని ఆరోపించారు. "ఈ షాడో ప్రభుత్వమే ఎలాన్ మస్క్‌ను అంతం చేస్తుందని మీరు భయపడుతున్నారా?" అని అడిగిన ప్రశ్నకు ఆయన "అవును" అని సమాధానమివ్వడం గమనార్హం. ట్విటర్ కొనుగోలు విషయంలో మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. అలాగే ఈ సామాజిక మాధ్యమ వేదికపై విద్వేషపూరిత సందేశాలను అనుమతిస్తున్నారన్న ఆరోపణలూ ఎదుర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్‌కు స్టార్‌లింక్ సేవలను అందించడంపై రష్యా స్పేస్ ఏజెన్సీ చీఫ్ దిమిత్రి రోగోజిన్.. మస్క్‌ను కొన్ని నెలల క్రితం బెదిరించిన విషయం తెలిసిందే. దీన్ని అప్పట్లో మస్క్ చాలా తేలిగ్గా తీసుకున్నారు. అయితే, కొన్ని నెలల తర్వాత రోగోజిన్‌ను రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలగించడం గమనార్హం. మరోవైపు మస్క్ నిత్యం అంగరక్షకుల పర్యవేక్షణలో ఉంటున్నారని ఎక్స్ ఉద్యోగులు కొన్ని నెలల క్రితం ఓ ప్రధాన మీడియా సంస్థతో అన్నారు. బహుశా కంపెనీలో ఉద్యోగుల తొలగింపులు, కీలక మార్పుల నేపథ్యంలో ఆయనకు ఇది తప్పదం లేదోమోనని వారు అప్పట్లో వ్యాఖ్యానించారు.

## విండోస్ నుంచి ఇక వర్డ్‌ప్యాడ్ మాయం.. గుడ్‌బై చెప్పనున్న మైక్రోసాఫ్ట్!



కంప్యూటర్ వాడుతున్నవారందరికీ సుపరిచితమైన వర్డ్‌ప్యాడ్ త్వరలో కనుమరుగు కానుంది. భవిష్యత్‌లో రాబోయే ఓఎస్ అప్‌డేట్‌లో దీన్ని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది.ఈ మేరకు మైక్రోసాఫ్ట్ అధికారికంగా తన సపోర్ట్ పేజీలో పేర్కొంది. రిచ్‌టెక్స్ట్ డాక్యుమెంట్స్ వాడాలనుకునేవారు ఇకపై మైక్రోసాఫ్ట్ వర్డ్ వినియోగించుకోవాలని సూచించింది. సాధారణ టెక్స్ట్ కోసం నోట్ ప్యాడ్ వినియోగించుకోవాలని అందులో పేర్కొంది.వర్డ్‌ప్యాడ్‌ను తొలుత 1995లో విడుదల చేసిన విండోస్ 95లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఉచితంగా అందుబాటులో ఉంటోంది. చివరిసారిగా విండోస్ 7లో వర్డ్‌ప్యాడ్ యూఐలో మార్పులు చేశారు. ఆ తర్వాతి నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌పైనే దృష్టి సారించింది. ఇప్పుడు ఏకంగా విండోస్ 12 నుంచి దాన్ని పూర్తిగా తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. భవిష్యత్‌లో ఎలాంటి అప్‌డేట్స్ ఉండవని స్పష్టంచేసింది.అదే సమయంలో నోట్‌ప్యాడ్‌లో ఆటో సేవ్, ఆటో రీస్టోర్ సదుపాయాలను మైక్రోసాఫ్ట్ తీసుకురానుంది. అయితే, సాధారణ టెక్స్ట్ రాసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్‌ను రూపొందించాలంటే మాత్రం మైక్రోసాఫ్ట్ వర్డ్‌కు మళ్లాల్సిందే. విండోస్ 365 ప్యాకేజీలో భాగంగా ఇది లభిస్తోంది. దీనికి నెలవారీ, వార్షిక సబ్‌స్క్రిప్షన్ చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు విండోస్ 11కు కొనసాగింపుగా లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ విండోస్ 12ను వచ్చే ఏడాది తీసుకొచ్చేందుకు మైక్రోసాఫ్ట్ సన్నాహాలు చేస్తోంది.

## కాంగ్రెస్ సేవాదళ్ నూతన కమిటీల ఎన్నిక



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 05/అక్షరం న్యూస్:
హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధు బాబు, నియోజకవర్గ అధ్యక్షులు నరేళ్ళ వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ నూతన కమిటీ లను నియమించారు.హుజురాబాద్ టౌన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా పూదరి కృష్ణా, జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా బండి పవన్, జమ్మికుంట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా రాచపల్లి రాజకుమార్, వీణవంక కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా ఆవల రామకృష్ణ, ఇల్లంతకుంట కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా గంధం రవీందర్, కమలాపూర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా శనిగారపు రమేష్ కుమార్ లకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అందరూ ప్రణవ్, జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇల్లందకుంట మండలంలో బిజెపి జెండా ఎగరేస్తాం

**బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి**



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 05/అక్షరం న్యూస్:
భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నహాక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఇల్లందకుంట జడ్పీటీసీ ప్రభారీ ఆకుల రాజేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రమణారెడ్డి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూవచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.ఇల్లందకుంట మండల ప్రజలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీగా, జడ్పిటిసిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో, మనం మరింత కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకొని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు కానుక ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల రమేష్,కంకణాల రవీందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి,అబ్బిడి తిరుపతి రెడ్డి,ఇంగ్లే ప్రభాకర్, అంతం ఎల్లారెడ్డి, మట్ట పవన్, తాళ్ల పాపిరెడ్డి,ఉప్పు దుర్గయ్య, జంగం సమ్మయ్య, జోడు సంపత్, బండి రమేష్,ఇంగ్లే రమేష్, పలకల కిషన్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, జలపతి, శ్రీధర్,చదువు సాయిరెడ్డి, గొర్రె ఓదెలు, తిప్పరబోయిన సమ్మయ్య,శ్రీరాముల రమేష్, మద్దూరి మల్లేష్, ఏనుగు సురేందర్ రెడ్డి, రాజా అంఖుషవాలి, మొత్కూరి మహేష్,రవీందర్, రాయమల్లు, స్వామి దాస్,మాదాసు మొగిలి, శానబోయిన శ్రీనివాస్,రామ్ శివ, రవి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు




కరీంనగర్/జమ్మికుంట /అక్టోబర్ 05/అక్షరం న్యూస్:
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆ బాధ జమ్మికుంట గ్రామంలో గల రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను పిచ్చి మొక్కలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు పట్టణంలో చెత్త పిచ్చి మొక్కలను తొలగించి ప్రజలు, ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బంది పడకుండా సేవ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి టౌన్షిప్ సమస్యలపై చర్చించిన గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ సెప్టెంబర్ 25న జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన బిఎంఎస్ అనుబంధ ఎన్టిపిసి కార్మిక సంఘ తొలి కార్యవర్గ సమావేశం టౌన్షిప్ లోని బిఎంఎస్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా కార్యదర్శి సాగర్ రాజు నిర్వహించారు. గుర్తింపు యూనియన్ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టిపిసి కార్మికుల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని అన్నారు. అనంతరం టౌన్షిప్ లోని పలు అంశాలపై చర్చించారు. క్వార్టర్ల కేటాయింపు మంచినీటి కనెక్షన్లు, పారిశుద్ధ్య పనితీరు తదితర అంశాలు చర్చించారు. ఈ అంశాలపై జరుగుతున్న అసౌకర్యాల గురించి యజమాన్యంతో చర్చించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు బిఎంఎస్ నాయకులు సిహెచ్ సత్యనారాయణరెడ్డి పోగుల స్వామి గాండ్ల కొమురయ్య బుర్ర శ్రీనివాస్ రంజిత్ మహేష్ రోహిత్ ఉపేంద్ర నాథ్ రెడ్డి రాజేశ్వర్ ప్రసన్నకుమార్ విజయ్ కుమార్ వి రాములు శ్రీకాంత్ సత్తయ్య తదితరులు హాజరయ్యారు.

# ఇల్లందకుంట మండలం బిఆర్ఎస్ కంచుకోట

- హుజురాబాద్ అభివృద్ధి చేసింది ముమ్మాటికి కేసీఆరే
- ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలు పెడదాం
- అందరి సమన్వయంతో ఒకే అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుందాం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,





కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 05/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండలం బిఆర్ఎస్ కు మొదటి నుంచి కంచుకోటనే అని రాబోయే అన్ని ఎన్నికల్లో మండలం క్లీన్ స్వీప్ చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున ఇల్లందకుంట మండలంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయాలని తపనతో రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాపాడుకున్నాడని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి కెసిఆర్ వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో కనీసం తట్టెడు మన్ను కూడా పోయలేదని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి లతోపాటు మున్సిపల్ ఎన్నికల్లోను హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జండా ఎగరవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల తొమ్మిది నుంచి ఎంపీటీసీ, జడ్పిటిసిల నామినేషన్ ప్రక్రియ మొదలుపెడదామని అన్నారు. ఒక్కో గ్రామం నుంచి బిఆర్ఎస్ సైనికులంతా కలిసి ఒకే అభ్యర్థిని సూచించాలని అభ్యర్థి కోసం కష్టపడి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో వైస్ చైర్మన్ కొంరెల్లి మాజీ ఎంపీపీ పావని వెంకటేష్, జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామస్వామి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు చౌక్కా రంజిత్, గణపతి, జే.కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జీ.వెంకటస్వామి (కాకా) 96వ జయంతి వేడుకలు



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 5/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పెద్దపల్లి మాజీ ఎంపీ జి వెంకటస్వామి (కాకా) 96వ జయంతిని పురస్కరించుకొని మాల మహానాడు, మాల మహానాడు విద్యార్థి జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక నాయకులు జీ .వెంకటస్వామి ఒక సాధారణ పేద కుటుంబంలో జన్మించి, తన జీవితమంతా కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహానాయకుడాయన కొనియాడారు.భవన నిర్మాణ కూలీగా మొదలై.
గుడిసెల వెంకటస్వామి గా ఆయన పేరు చరిత్రలో నిలిచింది. దళితుల పక్షపాతిగా పేరుగాంచిన వెంకటస్వామి దళితుల అభ్యున్నతి కొరకు మాల సామాజిక వర్గానికి చాలా సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన వల్లనే ఎన్ని రోజులు మాల సామాజిక వర్గం కాంగ్రెస్ వెంట నడిచిందని దాన్ని ఆసరాగా తీసుకొని రేవంత్ రెడ్డి సర్కార్ స్థానిక ఎన్నికల్లో మాలల గొంతు కోసిందని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఏకపక్షంగా చేసి రోస్టర్ పాయింట్లలో, వర్గీకరణలో మాలలకు రెండు శాతం తగ్గించి తెలంగాణలోని మాలలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు మాలలందరూ ఏకమై మన సత్తా ఏందో కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పార్టీల నాయకత్వానికి తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైందని అందుకే లోకల్ బాడీ ఎలక్షన్లో ఎక్కడైతే మాలలు నిలబడతారో అక్కడ మాత్రమే మాలలు ఓటు వేయాలని మిగతా స్థానాలలో నోటాకు ఓటు వేసి మన నిరసనను మన బలాన్ని మన ఐకమత్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి, వివిధ పార్టీలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని హుజురాబాద్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్రంలోని మాల సామాజిక వర్గానికి కాకా జయంతి సందర్భంగా పిలుపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో ఆర్ఎస్ఎస్ పద సంచలన్



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-05(అక్షరం న్యూస్)
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలలో భాగంగా
ముస్తాబాద్ మండల కేంద్రం లో రాష్ట్రీ య స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పద్‌సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంచలన్ లో ఎల్లారెడ్డిపేట, గంబీరావు పేట్, వీర్నపల్లి ముస్తాబాద్ మండలాలకు చెందిన స్వయం సేవకులు పాల్గొన్నారు మండలకేంద్రం లోని హై స్కూల్ నుంచి భారీఎత్తున ప్రారంభమైన ఈ సంచలన్ యాత్ర ప్రదాన రహాదారి మీదుగా కొనసాగింది. ఈ యాత్రలో190మంది స్వయం సేవక్ సభ్యులు ఏకరూప దుస్తువులతో చేతిలో దండ చేపట్టి నిర్వహించిన కవాతు అంద రినీ ఆకట్టుకుంది. నిర్వహించిన ము గింపు కార్యక్రమంలోదేశం కోసం, దర్మం కోసం మనమంతా కంకణ భద్దులమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాఖ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సేవలో సంఘ పాత్ర ఎంతో గొప్పది అన్నారు సంచలనం జిల్లా సంఘ చాలకులు నిరంజన్ చారి,జిల్లా సహకార్యవాహ పద్మా రెడ్డి,ఖండ కార్యవాహ జిల్లెల్ల కరుణాకర్, స్వయం సేవకులు పాల్గొన్నారు.



# ఎన్నికలపై గందరగోళం..

- నేడు సుప్రీం కోర్టులో విచారణ...
- వేడెక్కిన రాజకీయాలు...
- అచీ తూచి అడుగులు..




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-05(అక్షరం న్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై అస్పష్టతకు తెరపడకపోవడంతో ఆశావహులు ఊగిసలాటలో కొట్టుమిట్టాడుతున్నారు. ముందుకు వెళ్లాలా..? కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూద్దామా..? అన్న మీమాంసలో ఊగిసలాడుతున్నారు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో కోర్టులో నిలువదంటూ ఇప్పటికే న్యాయనిపుణులు, రాజకీయ విశ్లేషకులు చెబుతున్న నేపథ్యంలో అన్ని పార్టీల్లోనూ గందరగోళం నెలకొన్నది. ఇదే సమయంలో పలు జాతీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు.. టికెట్ మీకేనంటూ ఆశలు రేపుతున్నారు. ఇదే అదనుగా టికెట్ ఇప్పిస్తామంటూ దళారులు రంగప్రవేశం చేస్తున్నారు. ఇదిలా ఉంటే కోర్టు 42 శాతం రిజర్వేషన్లకు ఓకే చెప్పకపోతే.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించినవి మినహా రిజర్వేషన్లు భారీగా తారుమారయ్యే అవకాశమున్నది. ఈ పరిస్థితుల్లో రిజర్వేషన్లు గతంలో మాదిరిగా 50 శాతానికి మించకుండా ఉండేలా సైతం ఒక జాబితాను జిల్లా అధికార యంత్రాగం సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది. అయితే, ప్రస్తుతం అస్పష్టత నెలకొన్న నేపథ్యంలో అధికార పార్టీ చేస్తున్న హడావుడి, ఎన్నికల్లో తమకు శరాఘాతంగా మారుతుందని ఆయా పార్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి

## సుప్రీం కోర్టు లో పిటిషన్


తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించి అమలు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, దీనివల్ల మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించుతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తూ వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు స్పష్టంగా ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు అని సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పుకు ఇది విరుద్ధమని వాదించారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు విచారించనుంది.

## ఉత్కంట పరిస్థితి

బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8వ తేదీన తిరిగి విచారణ జరపనుంది. ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయిన నేపథ్యంలో ఓ వైపు హైకోర్టులో మరో వైపు సుప్రీంకోర్టుకు ఈ అంశం చేరడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దీంతో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ ఇచ్చిన జీవో నంబర్? 9 విషయంలో హైకోర్టు, సుప్రింకోర్టులు ఏం చెప్పబోతున్నాయి? జీవో అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాయా లేక బ్రేకులు వేస్తాయా అనేది ఉత్కంఠగా మారింది. ఇప్పటికే హైకోర్టులో కేసు విచారణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహులు ఉత్కంఠతో ఉండగా తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్?తో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది.

## వేడెక్కిన రాజకీయాలు.. ఆచీతూచి అడుగులు..

రిజర్వేషన్ల ఖరారు.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నేపథ్యంలో గ్రామాలు, మండల స్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కొత్తగా ఖరారైన రిజర్వేషన్లను అనుసరించి ఆశావాహులు చాలా మంది అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తామే అభ్యర్థులమనే ప్రచారం చేసుకుంటున్నారు. సర్పంచ్ ఎవరు, ఎంపీటీసీ ఎవరు, జడ్పీటీసీ ఎవరు అంటూ జనాల్లో చర్చ మొదలైంది. ఎవరెవరు బరిలో ఉంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశాలున్నాయి. అన్న అంశాలపై జోరుగా చర్చ నడుస్తున్నది. రిజర్వేషన్లు ఖరారవడంతో ప్రతి స్థానానికి ఒక్కో పార్టీ నుంచి నలుగురైదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. ఎవరికి వారు పార్టీల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరి పంథాలో వారు రాజకీయం మొదలుపెట్టారు. సద్దుల బతుకమ్మ.. దసరా పండుగల్లో రాజకీయ ఉనికి చాటుకునే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. కాగా, ఈ రిజర్వేషన్లు ఉంటాయా.. ఉండవా అన్న దానిపై స్పష్టత లేకపోవడం ఆశావాహులకు ఇబ్బందిగా మారింది. ఓ వైపు తాము బరిలో ఉంటామనే సంకేతాలు ఇస్తూనే.. ఖర్చుల విషయంలో చాలా మంది ఆచీతూచి అడుగులు వేస్తున్నారు. దీంతో ఈ నెల 8వ తేదీన కోర్టు ఏం చెబుతుంది అన్నది కీలకంగా మారింది. కోర్టు బీసీ రిజర్వేషన్లపై అనుకూలంగా స్పందించాలని కొందరు, పాత రిజర్వేషన్లకే కొనసాగించేలా తీర్పు ఇవ్వాలని మరికొందరు కోరుకుంటున్నారు. దీంతో కోర్టు ఏం చెబుతుందో అన్న ఆసక్తి ఆశావాహుల్లో ఎక్కువైపోయింది.






# తెలంగాణ ప్రాజెక్టులో వెహికల్ పార్కింగ్ షెడ్ లేక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ కొత్తగా నిర్మించిన 1600 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో పనిచేస్తున్న వందల మంది కాంటాక్ట్ కార్మికులు వాహన లకు సరైన పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ప్రాజెక్టు గేటు ముందు ఆరుబయట చెట్ల కింద తమ వాహనాలను పార్క్ చేస్తున్నారు. 1600 మెగావాట్ల విద్యుత్ పత్తి చేస్తున్న ఈ ప్లాంట్లో ఉద్యోగులు అధికారుల కన్నా ఎక్కువమంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. అన్ని విభాగాల్లో కాంట్రాక్ట్ కార్మికులే ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. సుమారు 1000 మంది పనిచేస్తున్న ఈ ఫ్యాక్టరీలో వాహనాలు వారు పెట్టుకోవడానికి సరైన స్థలం లేదు. రామగుండం చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది కాంటాక్ట్ కార్మికులు తమ మోటార్ సైకిల్ పై విధులకు హాజరవుతారు. వారు తమ వాహనాలను గేటు ముందు పార్క్ చేసి లోపలికి వెళ్తారు. అయితే పార్కింగ్ షెడ్ లేకపోవడంతో వాహనాలు ఎండకు ఎండి వానకు తడిసిపోతున్నాయి. కొన్నిసార్లు వాహనాలు ఎండకు పంచర్ అయితే నెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. వాహనాలకు ఉన్న హెల్మెట్లు దొంగల పాలవుతున్నాయి. గతంలో ఎన్టిపిసి రామగుండంలోని లేబర్గేట్ వద్ద కూడా సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో అనేకసార్లు వాహనాలు చోరీకి గురయ్యాయి. సిఎస్ఆర్ కింద తెలంగాణ ప్రాజెక్టు నుంచి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులకు సరైన షెడ్డు నిర్మించలేకపోవడం విచారకరమని అంటున్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికుల గురించి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు పేర్మినెంట్ ఉద్యోగుల సంఘాలు ఎవరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఎన్టిపిసి తెలంగాణ యాజమాన్యం కార్మికులకు పార్కింగ్ షెడ్ నిర్మించాలని వారు కోరుతున్నారు .





# సమ్మక్క సారక్క గద్దెల పునర్నిర్మాణం కోసం ఎమ్మెల్యే పరిశీలన





జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదివారం గోదావరి బ్రిడ్జి సమీపంలోని సమ్మక్క సారక్క గద్దెలు పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పునర్నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతను కాపాడుతూ గడువు లోపల పూర్తి చేయాలని సూచించిన ఎమ్మెల్యే గారు, ఈ ప్రాంతం భక్తుల రాకపోకలకు ముఖ్యమైనదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు వాంకాళి స్వామి గట్ల రమేష్. సన్నీ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంతర్గం మండలానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు పార్టీ నాయకులు ఉమ్మడి రామగుండం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పొట్యాల మాజీ సర్పంచ్ వేల్పుల సమ్మన్న ,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆర్మల మల్లేష్, గుమ్ముల తిరుపతి, గోలివాడ రాజేష్, బోరే శ్రీకాంత్ తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తదనంతరం అంతర్గం మండల ప్రధాన కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలి. పార్టీ బలోపేతం కోసం అందరం ఐక్యంగా పని చేయాలి. పదవులు ప్రతి ఒక్కరికీ తప్పక వస్తాయి, ఎవ్వరూ అధైర్య పడవద్దు. మీకు అండగా నేను ఉన్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్తతో ఇన్సూరెన్స్ చేయించుకోండి

- ఎస్.బి. ఐ బ్యాంక్ మేనేజర్ చందూలాల్
- ఒక కుటుంబానికి పది లక్షలు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ ను అందించిన ఏ.జి.యం :సత్యనారాయణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ అక్టోబర్ 05/ అక్షరం న్యూస్బీ ప్రజలందరూ కూడా ముందు జాగ్రత్త తో ఇన్సూరెన్స్ చేయించుకోవాలన చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ఎస్.బి. ఐ బ్యాంక్ మేనేజర్ చందూలాల్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ఎస్.బి. ఐ బ్యాంక్ నందు విద్యానగర్ కాలనీ కి చెందిన దేశభోయిన శ్రీనివాస్ స్కూల్ బస్ క్లీనర్ గా పనిచేస్తున్నారు. మూడు నెలల క్రిందట విద్యానగర్ కాలనీ ఎస్.బి.ఐ బ్యాంక్ లో ఎస్బిఐ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ 500 రూపాయలు చేశారు. (ఒక సంవత్సరం ఇన్సూరెన్స్ 500 కట్టాలి) అనుకోకుండా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో, ఈ యొక్క ఇన్సూరెన్స్ కి శ్రీనివాస్ భార్య రాజకుమారి నామిని గా ఉండడంతో....రాజకుమారి బ్యాంక్ మేనేజర్ నీ సంప్రదించగా ఇన్సూరెన్స్ కవరేజ్ ఏజియం సత్యనారాయణ చేతుల మీదిగా పది లక్షల చెక్ ను రాజకుమారి కి అందించారు. ఈ కార్యక్రమములో ఏ.జి.యం సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్ చందులాల్ మాట్లాడుతూ ఎస్.బి.ఐ బ్యాంక్ నందు అత్యుత్తమ ఇన్సూరెన్స్ కవరేజులు అందిస్తుందనీ, ప్రజలు ఆదరించాలని, ఏ టైమ్ లో ఏమి జరుగుతుంధో తెలియదనీ, అందుకు ముందు జాగ్రత్తతో ఇన్సూరెన్స్ చేయించుకుంటే మీ కుటుంబానికి ఉపయోగపడతాయని, బ్యాంక్ నందు ఇన్సూరెన్స్ పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఫీల్డ్ ఆఫీసర్ తిరుమలేశ్, క్యాష్ ఆఫీసర్ ఇందిరా, అసోసియేట్ కోటేశ్వరి, మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాక వెంకట స్వామి జయంతి సందర్భంగా రామగుండంలో అన్నదాన కార్యక్రమం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, అక్టోబర్ 5: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాజీ కేంద్ర మంత్రివర్యులు కాక వెంకట స్వామి 96వ జయంతి సందర్భంగా రామగుండం రైల్వే స్టేషన్‌లో అన్నదాన కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డివిజనల్ రైల్వే మెంబర్ అను మాస శ్రీనివాస్ (జీన్స్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాక అనుచరుడు పి. మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా పాల్గొని, కాక వెంకట స్వామి గారి ప్రజాసేవా జీవితాన్ని స్మరించారు. ఆయన చేసిన సేవలు, సామాజిక నిబద్ధతను కొనియాడారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హకీమ్, చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాక వెంకట స్వామి ఆత్మకు నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**సిఐటియు జిల్లా కోశాధికారి. ఏం రామాచారి.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండలం మురుమూర్ మిషన్ భగీరథ పంప్ హౌస్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు మూడు నెలలుగా వేతనాలు లేక అక్టోబర్ నుండి సమ్మె చేస్తున్నారు . సమ్మెలో ఉన్న కాంట్రాక్టు కార్మికులను కలసి సిఐటియు మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి మండల కన్వీనర్ ఆడారి నర్సింగరావు మాట్లాడుతూ అసలే చాలీచాలని వేతనాలు అందులో నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కార్మికులు సమ్మె చేసే పరిస్థితి వచ్చిందని తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరా పండుగకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించకుండా ఒక నెల మాత్రమే చెల్లించి కాంట్రాక్టర్ కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని జూలై నుండి సెప్టెంబర్ 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి , ఆడారి నర్సింగరావు, జే. నరేష్ సాగర్, బి., వెంకటేష్ . రమేష్ కె. తిరుపతి, పి శంకర్, కె చంద్రశేఖర్, పి నగేష్, పాల్గొన్నారు

## ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/5 అక్టోబర్/ అక్షరం న్యూస్:

జిల్లాలో జెడ్పీటీసీ మరియు ఎంపీపీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండుటవలన, 06-10-2025 (సోమవారం) న జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వినతిపత్రాలు, దరఖాస్తులు మరియు ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇన్‌వర్డ్ విభాగంలో సమర్పించవలసిందిగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపబడతాయని ఆయన సూచించారు.

# "సమానత్వం, కరుణ, న్యాయం ...శాంతికి మార్గం చూపేవే ఇస్లాం బోధనలు"

- **ప్రతి మనిషి దేవుని సృష్టి అని, ఎవరూ ఎవరికి పైచేయి కాదని ఇస్లాం బోధిస్తుంది....**
- **ప్రవక్త మహ్మద్ ప్రవక్త (స అ సం) జీవితం మానవతా విలువలకు సాక్షాత్కార ఉదాహరణ.....**
- **ఇస్లాం బోధనలే ప్రపంచ శాంతి, ఐక్యత, న్యాయం, సమానత్వానికి శాశ్వత మార్గం : అబ్దుల్ సమధ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ ప్రవక్త మహ్మద్

(స అ సం) జీవితం మానవతా విలువలకు సాక్షాత్కార ఉదాహరణ అని, ఆయన బోధించిన ప్రతి మాటలో కరుణ, సమానత్వం, న్యాయం ప్రతిఫలిస్తాయనీ ప్రముఖ వక్త అబ్దుల్ సమధ్ అన్నారు. . ఆదివారం భద్రాచలం పట్టణం సారపాక లోని మస్జిదే సాజిద లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ "మనిషికి మేలు చేసేవాడే ఉత్తముడు" అనే వాక్యం ఇస్లాం సారాన్ని స్పష్టంగా చెబుతుందనీ, ఇస్లాం మతం జాతి, వర్ణం, భాష, దేశం అనే భేదాలను తిరస్కరిస్తూ సోదరభావం మరియు సమాన హక్కులు ప్రాముఖ్యంగా చెబుతుందనీ, ప్రతి ముస్లింకి పొరుగు వారిపట్ల ప్రేమతో, ఇతర మతస్తుల పట్ల గౌరవంతో వ్యవహరించమని ఇస్లాం ఆదేశిస్తుందనీ, మానవత్వం అంటే కేవలం దయ చూపడం మాత్రమే కాదనీ, సమాజంలో న్యాయం, క్షమ, సేవ, నిజాయితీ లాంటి గుణాలను స్థిరపరచడమని ఇస్లాం చెప్పుతుందనీ, బలహీనులను ఆదుకోవడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, బాధితులను రక్షించడం ఇవన్నీ మతపరమైన కర్తవ్యాలుగా ఇస్లాం పేర్కొంటుందన్నారు. ఇస్లామిక్ చరిత్రలోనూ మానవతకు మినుగురు ఉదాహరణలు కనిపిస్తాయనీ,..... ఖలీఫా ఉమర్(ర.అ) పాలనలో ప్రజల హక్కులు అత్యంత గౌరవించబడ్డాయనీ, ధర్మం పేరుతో ఎవరికీ అన్యాయం జరగనివ్వలేదనీ, ఇదే ఇస్లాం చూపిన నిజమైన న్యాయపరమైన వ్యవస్థ అని పేర్కొన్నారు. ఇస్లాం కేవలం ఆరాధనలతో ముడిపడి ఉన్న మతం కాదనీ, ఇది జీవన విధానమణి, ప్రతి మనిషి ఎలా మాట్లాడాలో, ఎలా జీవించాలో, ఇతరుల హక్కులను ఎలా గౌరవించాలో నేర్పిస్తుందనీ, కరుణతో నిండిన హృదయం, న్యాయం చేసే చేతులు, సత్యాన్ని నిలబెట్టే ధైర్యం ఇవే ఇస్లాం కోరుకునే నిజమైన ముస్లిం లక్షణాలనీ ఉద్బోధించారు.

### ఇస్లాంలో ఒకరి పట్ల మరొకరి బాధ్యత

సమాజం అంటే మనుషులు కలిసి జీవించే సమూహం ,కానీ ఆ సమాజం నిజమైన అర్థంలో నిలవాలంటే ... ప్రతి ఒక్కరూ మరొకరి పట్ల బాధ్యతతో ఉండాలనీ, ఇదే భావనను అత్యంత స్పష్టంగా ప్రతిపాదించిన మతం ఇస్లాం అని పేర్కొన్నారు.

"తనకు ఇష్టమైనదే తన సోదరునికి ఇష్టపడని వాడు నిజమైన విశ్వాసి కాదు." ప్రవక్త మహమ్మద్ (స అ సం) బోధనలు స్ఫూర్తి

ఇస్లాం ప్రతి వ్యక్తికి సామాజిక బాధ్యతలు నేర్పిస్తుందనీ, పొరుగు వారిని చూసుకోవడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, రోగులను సందర్శించడం, దుఃఖంలో ఉన్నవారికి సాంత్వన ఇవ్వడం ఇవన్నీ మతపరమైన కర్తవ్యాలుగా పేర్కొంటుందనీ. "ముస్లింలు ఒక శరీరంలాంటివారనీ, ఒక అవయవం బాధపడితే, మొత్తం శరీరం నొప్పిని అనుభవిస్తుందనీ, అంటే సమాజంలో ఎవరికైనా కష్టమొస్తే, ఇతరులు సహాయానికి ముందుకు రావడం మన కర్తవ్యమని, ఇస్లాం కేవలం ఆరాధనల మతం కాదనీ, ఇది మానవ సంబంధాల పాఠశాల అని, మనం ఇతరుల హక్కులను గౌరవించకపోతే, మన ప్రార్థనలు కూడా అసంపూర్తిగా ఉంటాయని స్పష్టం చేశారు. సమాజంలో అన్యాయం, అసమానత్వం, ద్వేషం తగ్గాలంటే ప్రతి మనిషి మరొకరి పట్ల కరుణతో, న్యాయంతో ప్రవర్తించాలనీ, ధనవంతులు పేదలను ఆదుకోవాలని, శక్తివంతులు బలహీనులను రక్షించాలని ,నాయకులు ప్రజలకు సేవ చేయాలని ఇవే నిజమైన ఇస్లామిక్ బాధ్యతలు పేర్కొన్నారు.

# ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు వద్ద సర్వీస్ రోడ్డు కోసం స్థలం పరిశీలన





జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరంన్యూస్

సర్వీస్ రోడ్డు సరిగా లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్న ఎఫ్ సి ఐ ఎన్ టి పి సి క్రాస్ రోడ్ వద్ద సర్వీస్ రోడ్డు, రోడ్డు వెడల్పు కోసం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదివారం రాత్రి స్థల పరిశీలన జరిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఠాగూర్ మాట్లాడుతూఈ ప్రాంతంలో ట్రాఫిక్ తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో రోడ్ వెడల్పు చేయడం, సర్వీస్ రోడ్ నిర్మాణం అత్యవసరమైంది. ప్రజలకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన రవాణా అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. స్థానిక అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ పరిశీలనలో పలువురు కాంగ్రెస్ నేతలు, యూత్ లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం శ్రమిస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి భరత్ గౌడ్ రాజిరెడ్డి భాష చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి 96 వ జయంతి వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)

పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొలనూర్ రైల్వే గేట్ వద్ద. స్వర్గీయ కాక వెంకటస్వామి ఫోటోకు పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు కేంద్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాక చేసిన కృషి మరువలేనిది సి డబ్ల్యూ సి లో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తీర్మానం చేయించిన ఘనత కాకా వెంకటస్వామిది అని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్పి రాజయ్యగౌడ్ ఓదెల మల్లికార్జున స్వామి ధర్మకర్త జంగంకొమురయ్య యాదవ్, గాజులశివశంకర్,కందుల అశోక్ పటేల్,జంగంకొము రయ్య,వేల్పుల కుమార్ యాదవ్,తుమ్మలకొండయ్య, గుండేటి ఐలయ్య,పంది నరసయ్య తుమ్మల సంపత్, ఆవుల రాజయ్య, పంది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలూ వదల్లే.. పాక్ పనిపట్టిన భారత మహిళల జట్టు

- దాయాదిపై జయభేరి
- రాణించిన క్రాంతి, హర్లీన్
- వన్డేల్లో పాకిస్థాన్‌పై 12వ విజయం



కొలంబో: అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా నాలుగో ఆదివారం పాకిస్థాన్‌కు భారత్ చేతిలో భంగపాటు తప్పలేదు. ఇటీవలే ముగిసిన ఆసియా కప్‌లో భారత పురుషుల జట్టు మూడుసార్లూ పాకిస్థాన్ జట్టును చిత్తుచేయగా తాజాగా అమ్మాయిలూ ఆ విజయ పరంపరను కొనసాగించారు. మహిళల వన్డే ప్రపంచకప్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థుల మధ్య కొలంబో వేదికగా జరిగిన పోరులో భారత్.. 88 పరుగుల తేడాతో గెలిచి జయభేరి మోగించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఉమెన్ ఇన్ బ్లూ.. బ్యాట్‌తో తడబాటుకు గురై నిర్ణీత ఓవర్లలో 247 పరుగులే చేయగలిగింది.
హర్లీన్ డియోల్ (46), రిచా ఘోష్ (35) ఫర్వాలేదనిపిం చారు. బ్యాట్‌తో విఫలమైనా బంతితో మెరిసిన భారత్.. పాక్‌ను 43 ఓవర్లలో 159కే కట్టడిచేసింది. క్రాంతి గౌడ్ (3/20) పదునైన పేస్‌కు తోడు దీప్తి శర్మ (3/45), స్నేహ్ రాణా (2/38) స్పిన్ మాయాజాలానికి దాయాది కుదేలైంది. సిద్ర అమిన్ (81) ఒంటరిపోరాటం చేసినా ఆ జట్టును గెలిపించలేకపోయింది. కాగా వన్డేల్లో పాక్‌పై భారత్ ఆడిన 12 మ్యాచ్‌ల్లో ఇది 12వ విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లోనూ భారత్.. పాకిస్థాన్‌తో 'నో షేక్‌హ్యాండ్' విధానాన్ని కొనసాగించింది.

**పడుతూ లేస్తూ..**

మ్యాచ్ రిఫరీ షండ్రె ఫ్రిట్జ్ తప్పిదం వల్ల టాస్ భారత్ గెలిచినా పాక్ సారథి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియాకు మంచి ఆరంభమే దక్కింది. ఓపెనర్లు ప్రతీక రావల్ (31), స్మృతి మంధాన (23) 9 ఓవర్లకు 48 రన్స్ జోడించారు. కానీ స్మృతి నిష్క్రమించాక భారత బ్యాటింగ్ లైనప్ తడబడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (19) విఫలమైనా హర్లీన్, జెమీమా రోడ్రిగ్స్ (32) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరూ ఔట్ అవడంతో స్కోరువేగం మందగించింది. మధ్య ఓవర్లలో రిచాను కాదని స్నేహ్ రాణాను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకుపంపినా దీప్తితో కలిసి ఆమె వేగంగా ఆడలేకపోయింది. ఆఖర్లో రిచా ఘోష్ ధనాధన్ మెరుపులతో భారత్ పోరాడగలిగే స్కోరును చేయగలిగింది. పాక్ బౌలర్లలో దయానా బేగ్ (4/69) నాలుగు వికెట్లు తీసింది.

**అమిన్ పోరాడినా..**

ఛేదనలో పాక్‌కు నాలుగో ఓవర్లోనే ఎదురుదెబ్బ తగిలింది. దీప్తి శర్మ వేసిన త్రోకు ఓపెనర్ మునీబా అలీ రనౌట్‌గా వెనుదిరిగింది. యువ సంచలనం క్రాంతి.. దాయాది జట్టుకు వరుస షాకులిచ్చింది. 8వ ఓవర్లో సదాఫ్ (6).. క్రాంతికే క్యాచ్ ఇచ్చి ఔట్ అవగా 12వ ఓవర్లో అలియా (2) దీప్తి చేతికి చిక్కింది. 10 ఓవర్లకు 25/2గా ఉన్న పాక్ 19వ ఓవర్లో 50 పరుగుల మార్కును అందుకుంది. సిద్ర, నటాలియా వికెట్లు ఇవ్వకూడదనే పట్టుదలతో మరీ నెమ్మదిగా ఆడారు.
నాలుగో వికెట్‌కు ఈ జోడీ 69 రన్స్ జోడించింది. అయితే 28వ ఓవర్లో మళ్లీ బంతినందుకున్న క్రాంతి.. నటాలియాను ఔట్ చేసింది. ఆమె స్థానంలో వచ్చిన ఫాతిమా (2)ను దీప్తి పెవిలియన్‌కు పంపింది. 30వ ఓవర్లో పాక్ స్కోరు వంద పరుగులు దాటింది. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతుండటంతో 81 బంతుల్లో అర్ధ శతకం పూర్తిచేసిన సిద్ర.. గేర్ మార్చి దూకుడుగా ఆడేందుకు యత్నించింది. కానీ మరో ఎండ్‌లో ఆమెకు అండగా నిలిచేవారే కరువయ్యారు. ఒకదశలో 143/5తో ఉన్న పాక్.. 159కు ఆలౌట్ అవడం గమనార్హం.

**సంక్షిప్త స్కోర్లు:**

భారత్: 50 ఓవర్లకు 247 (హర్లీన్ 46, రిచా 35, దయానా 4/69, ఫాతిమా 2/38).
పాకిస్థాన్: 43 ఓవర్లలో 159 (అమిన్ 81, నటాలియా 33, క్రాంతి 3/20, దీప్తి 3/45)

## ఆ ఘర్షణ నుంచే కాంతార పుట్టింది



రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. అందులోని ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరిగిన ఓ ఇంటర్వ్యూలో.. అసలు 'కాంతార' కథ ఎలా పుట్టిందో చెప్పుకొచ్చారు రిషబ్ శెట్టి. '20ఏళ్ల క్రితం మా గ్రామంలో ఓ సంఘటన జరిగింది. ఓ విధంగా 'కాంతార' కథకు బీజం అక్కడే పడిందని చెప్పాలి.
వ్యవసాయ భూమికోసం ఓ అటవీ అధికారికీ, రైతుకీ మధ్య జరిగిన ఘర్షణ అది. దాన్ని నేను ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణగా చూడలేదు. ప్రకృతిని కాపాడేందుకు ఇద్దరు పడుతున్న తాపత్రయంగా చూశాను. ఈ అంశాన్ని ఆధారంగా చేసుకొని కథ రాయాలని అప్పుడే నిర్ణయించుకున్నా. అప్పట్నుంచీ మన సంస్కృతి మొత్తం వ్యవసాయం చుట్టూ ఎలా తిరుగుతుందో ఆలోచించడం మొదలుపెట్టా.'అని రిషబ్ తెలిపారు. ఇంకా చెబుతూ "కాంతార' తీస్తున్నప్పుడే అనిపించింది ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుందని. 'కాంతార చాప్టర్ 1'తో ఆ నమ్మకం మరోసారి నిజమైంది. ఆలోచింపజేసే కంటెం ట్ కథలో ఉంటే.. థియేటర్ బయట కూడా దాని గురించి ప్రేక్షకులు చర్చించుకుంటారు. మనం తీసే కంటెంట్ సామాన్యుడికి చేరువైతే అందరికీ చేరువైనట్టే.' అని పేర్కొన్నారు రిషబ్ శెట్టి.

# అంతర్జాతీయ నెల్సన్ మండేలా ఆదర్శ శాంతి పురస్కారం ప్రధానోత్సవం...



**జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ చేతుల మీదుగా దాసరి. స్వప్న మహేష్ కు ప్రధానోత్సవం...**

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ చేతుల మీదుగా ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్న మహేష్ కు ఇటీవల ఢిల్లీ కి చెందిన ఫేమస్ పీపుల్ ఇండియా వరల్డ్ సంస్థ ఫౌండర్ రాజేష్ పండా ఆధ్వర్యంలో ఢిల్లీ లో ప్రత్యేక్ష అంతర్జాతీయ నెల్సన్ మండేలా ఆదర్శ శాంతి పురస్కారం -2025 కార్యక్రమం ఇటీవల జరిగింది. అని వార్య కారణాల వల్ల ఆ కార్యక్రమం కు హాజరు కాకపోవడం వల్ల ఆ సంస్థ నిర్వాహకులు కొరియర్ ద్వారా పంపించారు. అంతర్జాతీయ నెల్సన్ మండేలా ఆదర్శ శాంతి పురస్కారం తిరిగి స్థానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ లో జరిగిన అల్లాయ్ బల్లయ్ కార్యక్రమనికి ముఖ్య అతిధులు వడ్డేపల్లి రామ్ చందర్ జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు దాసరి స్వప్న మహేష్ ను అభినందించి శాలువా తో సత్కారించి, మెడల్ వేసి, అవార్డు ను ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఎస్. ఆర్. వి. న్ పాఠశాల కారస్పాండంట్ సూర్యదేవరా. వెంటటేశ్వర్ రావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కానిగంటి. శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ముఖ్యులు బొంకురి. మధు, పలు సామాజిక సంఘాల భాద్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంతార చాప్టర్ 1 రివ్యూ



కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, హీరోగా నటించిన 'కాంతార' 2022లో విడుదలై 'కెజీఎఫ్' తర్వాత మరోసారి దేశమంతా కన్నడ చిత్రసీమవైపు చూపు మరల్చేలా చేసింది. ఉత్తమ నటుడిగా రిషబ్ శెట్టి జాతీయ అవార్డు అందుకోవడంతో పాటు... బెస్ట్ పాపులర్ హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా 'కాంతార' నిలచింది. దాంతో సహజంగానే దాని ప్రీక్వెల్ ప్రకటన రాగానే 'కాంతార : చాప్టర్ 1'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి ఆ అంచనాలను రిషబ్ శెట్టి బృందం అందుకుందో లేదో తెలుసుకుందాం.
ఇది 'కాంతార'కు కాస్తంత ముందు జరిగిన కథ. శివ, అతని తండ్రి ఎక్కడైతే అడవిలో మాయమైపోతారో అక్కడే 'కాంతార' ప్రీక్వెల్ ను రిషబ్ శెట్టి మొదలు పెట్టాడు. ఎనిమిదవ శతాబ్దంలో కదంబుల కాలం నాటి కథగా దీన్ని చూపించారు. 'కాంతార' అనేది శివుడు తపస్సు చేసిన ప్రదేశం. భర్త కోసం పార్వతీ దేవి సైతం ఇలకు వచ్చి అక్కడో పూదోటను ఏర్పాటు చేస్తుంది. దైవీక శక్తి నీడలో ఉన్న ఆ ప్రాంతం మీద, అక్కడ ఉన్న దేవుని శిల మీద దుష్టశక్తుల దృష్టి పడుతుంది. 'కాంతార' లోని గిరిజనులకు ఓ రోజున పెద్ద పులి కావలి కాస్తున్న చిన్న పసిబిడ్డ దొరుకుతాడు. దేవుడి బిడ్డగా అతన్ని భావించి, బెర్మే (రిషబ్ శెట్టి) అనే పేరు పెట్టి గిరిజనులు అతన్ని పెంచుతారు. బెర్మే పెరిగి పెద్దవాడు అయ్యేపట్టికీ భాంగ్రా యువరాజు కులశేఖర్ (గుల్షన్ దేవయ్య) కన్ను కాంతారలోని దేవుని శిలపై పడుతుంది. తన తాత చేయలేని పనిని తాను చేయాలనుకుని విఫలుడవుతాడు. అతనికి బుద్ధి చెప్పి వెనక్కి పంపిన బెర్మే, తన సహచరులతో కలిసి భాంగ్రా ను చూడటానికి వెళతాడు. అక్కడ యువరాణి కనకావతి (రుక్మిణీ వసంత్)తో అతనికి పరిచయం అవుతుంది. భాంగ్రాలో వెట్టి చాకిరి చేస్తున్న తన తోటి గిరిజనులకు విముక్తి కలిగించడం కోసం, భాంగ్రా ఓడరేవు ద్వారా సుగంధ ద్రవ్యాల వర్తకం చేయడం కోసం బెర్మే సిద్ధమౌతాడు. ఆ సందర్భంలో అతనికి భాంగ్రా నుండి ఎలాంటి ఆపద ఎదురైంది? దైవీక శక్తితో దానిని అతను ఎలా ఎదుర్కొన్నాడు? అనేది మిగతా కథ.

విశ్లేషణ:
మూడేళ్ళ క్రితం వచ్చిన 'కాంతార' చిత్రం ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని కలిగించింది. ఆ సినిమా క్లయిమాక్స్ థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించింది. 'ఓ... ' అనే కేకలతో థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఆనాటి స్పందనను దృష్టిలో పెట్టుకుని, దాన్ని మించిన అనుభూతిని ప్రేక్షకులకు అందించాలని రిషబ్ శెట్టి తీవ్రంగానే ప్రయత్నించాడు. అయితే... 'కాంతార'లోని ఎమోషన్ ను క్యారీ చేయడంలో మాత్రం ఫెయిల్ అయ్యాడు. 'కాంతార'ను మించి ఈ సినిమాను భారీగా తీయడానికి రిషబ్ ప్రయత్నించాడు. అందులో సఫలీకృతుడయ్యాడు. 'కాంతార' కంటే రిచ్ గా, గ్రాండ్ గా ఈ ప్రీక్వెల్ ను తెరకెక్కించాడు. బట్... 'కాంతార'తో పోల్చిచూసుకున్నప్పుడు... ఎక్కడో ఏదో లోటు జరిగినట్టు ప్రేక్షకుడికి అనిపిస్తుంది. 'కాంతార'ను చూడనివారు... మొదటి సారి దీన్నిచూస్తే... ఖచ్చితంగా థ్రిల్ ఫీల్ అవుతారు. కానీ పోలిక వచ్చినప్పుడు మాత్రమే సంతృప్తిని వ్యక్తం చేయలేరు. అంతమాత్రం చేత ఈ సినిమాను తక్కువ చేయాల్సిన పనిలేదు. రెండు గంటల నలభై ఎనిమిది నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమాను కాస్తంత ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది. ముఖ్యంగా భాంగ్రా వీధుల్లో రథానికి సంబంధించిన ఎపిసోడ్ ను తగ్గించొచ్చు. అలానే పోరాట సన్నివేశాలను కొంత కుదించి ఉండొచ్చు. ప్రథమార్థంలో పోల్చితే ద్వితీయార్థం బాగుంది. ఇంట్రవెల్, ప్రీ క్లయిమాక్స్ సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి.
నటీనటుల విషయానికి వస్తే... రిషబ్ శెట్టి పాత్ర ప్రారంభం నార్మల్ గా ఉన్నా... ఆ తర్వాత దాని గ్రాఫ్ పెరుగుతూ వెళ్ళింది. ప్రీ క్లయిమాక్స్ లో రిషబ్ మరోసారి తన నట విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. అతను తప్ప మరే నటుడినీ ఆ పాత్రలో ఊహించుకోలేం. అలానే జయరామ్ పాత్ర సాదాసీదాగా మొదలై, పతాక సన్నివేశంలో పీక్స్ కు చేరింది. ఈ సినిమాలో సర్ ప్రైజింగ్ ఎలిమెంట్ అంటే రుక్మిణీ వసంత్ దే! ఆమె తనకున్న ఇమేజ్ కు భిన్నమైన పాత్రను పోషించి, మెప్పించింది. గుల్షన్ దేవయ్య యువరాజు పాత్రలో తనదైన నటన ప్రదర్శించాడు. అయితే అతని డబ్బింగ్ అంతగా సూట్ కాలేదు. ఇతర ప్రధాన పాత్రలను ప్రమోద్ శెట్టి, దీపక్ రాయ్, ప్రకాశ్ తుమ్మిడి తదితరులు చేశారు. వీళ్ళంతా తెలుగు వారికి పరిచయం లేని వారే. సంగీత దర్శకుడు అజనీశ్ లోక్ నాథ్ మరోసారి ప్రాణం పెట్టి ఈ సినిమాకు పనిచేశాడు. అతని నేపథ్య సంగీతంతో చాలా సన్నివేశాలు ఎలివేట్ అయ్యాయి. అయితే... 'కాంతార'లోని సిగ్నేచర్ ట్యూన్ ఇందులో మిస్ అయ్యింది. అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీ బాగుంది. హోంబలే కు రాజీపడని నిర్మాణ సంస్థగా పేరుంది. 'కాంతార: చాప్టర్ 1'తో ఆ విషయం మరోసారి నిరూపితమైంది. ఈ సినిమా ఒకేసారి వివిధ భారతీయ భాషల్లో విడుదలైంది కాబట్టి కలెక్షన్ నంబర్స్ ఆశాజనకంగా ఉండొచ్చు! పైగా దసరా సీజన్ దీనికి కలిసి వచ్చే అంశం. అయితే 'కాంతార'తో పోలిక వచ్చినప్పుడే... ప్రేక్షకులు పెదవి విరిచే ఆస్కారం ఉంది.

## భుజాలపై మోస్తూ ఆసుపత్రికి పరిగెత్తాడు



ప్రేక్షకహృదయాల్లో స్థానాన్ని సంపాదించేందుకు నటీనటులు పడే కష్టం సామాన్యమైనది కాదు. ఓ సినిమా షూటింగ్ టైమ్‌లో తనకు జరిగిన ఓ ప్రమాదం గురించి నటుడు బాబీడియోల్ రీసెంట్‌గా గుర్తు చేసుకున్నారు. తాను మరిచిపోదామన్నా తన కాలిలో ఉన్న ఇనుపరాడ్లు అవి మర్చిపోనివ్వవనీ, ఇప్పటికీ అవి తన కాలిలో అలాగే ఉన్నాయనీ సన్నీ అన్నారు. ఆ రోజు నా అన్న సన్నీడియోల్ నా దగ్గర లేకపోతే నా కాలు తిరిగి వచ్చేది కాదని ఆయన ఉద్వేగానికి లోనయ్యారు. 'నాకు ఇంకా గుర్తు.
అది నా తొలి సినిమా 'బర్సాత్' షూటింగ్. ఇంగ్లాండ్‌లో జరిగింది. గుర్రంపై వేగంగా వెళ్లే సీన్స్ తీస్తున్నారు. సరిగ్గా అప్పుడే మరో గుర్రం సడెన్‌గా ఎదురొచ్చింది. దాంతో బలంగా ఢీకొని కింద పడిపోయాను. నా కాలు విరిగిపోయింది. నిలబడలేక కుప్పకూలిపోయాను. నా అదృష్టం కొద్దీ అన్నయ్య సన్నీడియోల్ అక్కడే ఉన్నాడు. నన్ను భుజాలపై మోస్తూ ఆసుపత్రికి పరిగెత్తాడు.
వైద్యులు కాలు ఇక రాదని చెప్పేశారు. ప్రారంభంలోనే కెరీర్ ముగిసిపోయిందని కృంగిపోయాను. కానీ అన్నయ్యకు గట్టి నమ్మకం నా కాలు వస్తుందని. వెంటనే ఆ రాత్రే నన్ను లండన్‌లోని మరో పెద్ద హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు. శస్త్రచికిత్స జరిగింది. నా కాలు మళ్లీ నాకొచ్చింది. అది జరిగి ఇప్పటికి 30ఏళ్లు. ఇంకా ఆ రాడ్లు నా కాలిలో అలాగే ఉన్నాయి. కొంత అసౌకర్యం ఉన్నప్పటికీ అలవాటు పడిపోయా. అందరిలా నడవగలను, పరుగెత్తగలను, డాన్స్ చేయగలను, దూకగలను.. ఇంకేం కావాలి..' అంటూ నవ్వేశారు బాబీడియోల్.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609